1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152


Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 131 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 25 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 131 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 25 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

# తాగునీటి ఎద్దడి కన్పించకూడదు

- తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు
- వడదెబ్బ మరణాలు లేకుండా చూడాలి
- ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ ద్వారా ప్రజలకు సమాచారం
- వేసవి ప్రణాళికపై సమీక్షలో సీఎం చంద్రబాబు




**అమరావతి**

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగు నీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో కలిసి అధకారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లోని మార్కెట్లు, బస్‌స్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది గుర్తెరిగి అధికారులు తమ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, - మిగతా3లో




## పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభం

- సభాపతి ఆదేశంతో రెండు స్టాల్స్ ఏర్పాటుకు లోకసభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు
- సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద స్టాల్స్ ఏర్పాటు
- సోమవారం నుంచి ఈనెల 28 వరకు స్టాల్స్ ఏర్పాటుకు అవకాశం
- ఎంపీలు అల్పాహారం తీసుకునే సంగం కాంటీన్‌లో గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు


**న్యూఢిల్లీ**

అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్ సభ స్పీకర్ అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ లో సోమవారం ఉదయం అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు అయ్యాయి. సభాపతి ఆదేశంతో రెండు స్టాల్స్ ఏర్పాటుకు లోకసభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద స్టాల్స్ ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి ఈనెల - మిగతా3లో



## భారీగా పెరిగిన ఎంపీల జీతాలు

- గెజిట్ జారీ చేసిన కేంద్రం..
- ఎంపీల జీతాలతోపాటు అలవెన్సులు, ఫించన్లను సైతం సవరించింది.
- ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ
- పెరిగిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ ఒకటి నుంచి వర్తిస్తాయి



## తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

- వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి
- 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి
- కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి
- అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి.
- అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు
- పంటనష్టం సంభవిస్తోంది
- వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం

## అపార నష్టం.. ప్రభుత్వం ప్రతీ రైతును ఆదుకోవాలి

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.
- రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందన్నారు
- రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- రైతులకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి
- రైతులను ఆదుకుంటామని హామీ
- ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తాం



**అనంతపురం**

ఏపీలో రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. వైఎస్సార్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా తాతిరెడ్డిపల్లిలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకున్నారు. రైతులను - మిగతా3లో




## విద్యా వ్యవస్థ ఆర్ఎస్ఎస్ అధీనంలోకి వెళ్తే దేశం నాశనమే

- ఇండియా' కూటమి భాగస్వామ పార్టీల మధ్య సల్ప తేడాలు ఉండవచ్చునీ
- కానీ దేశ విద్యా వ్యవస్థ విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని
- "దేశ భవిష్యత్తు, విద్యా వ్యవస్థను ఒక సంస్థ నాశనం చేయాలని చూస్తోంది
- ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్
- విద్యావ్యవస్థ వారి చేతుల్లోకి వెళ్తే దేశం నాశనమవుతుంది.


## దివ్యాంగ విద్యార్థులకు బ్యాంకు అకౌంట్‌లో పింఛన్ జమ

- అర్హత కలిగిన ఏ ఒక్కరి ఫించన్ తొలగించం
- కేంద్ర సహకారం తో రాష్ట్రంలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



**అమరావతి**

ఇంటికి దూరంగా ఉంటూ వివిధ ప్రాంతాల్లో వసతి గృహాలు, కళాశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఇక నుంచి పింఛన్ వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మంత్రి అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశం, స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు, సామాజిక భద్రత పింఛన్లు, గ్రామ - మిగతా3లో




## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో కీలక నిర్ణయం తీసుకున్న 'సుప్రీం!

- జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నోట్ల కట్టలు వెలుగు చూశాయన్న వార్తలు దేశవ్యాప్తంగా సర్వత్రా సంచలనం సృష్టించారు.
- ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది
- జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది
- ఈ నెల 21న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

గత కొద్దిరోజుల నుంచి వాతావావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్‌తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-



3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. తర్వాతినుంచి ఎండలు మరింత పెరుగుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఇక, రాయలసీమలోనూ ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

# అపార నష్టం..
# ప్రభుత్వం ప్రతీ రైతును ఆదుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు. అనంతరం, వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఇలాంటి సమయంలో ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలి. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్స్ ఇవ్వాలి. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ పర్యటన. అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోంది. వర్షాలు, గాలులతో పంట నష్టం తీవ్రంగా ఏర్పడింది. నెల కింద రూ.26వేలు ధర పలికితే ఇప్పుడు ఎవరూ కొనడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది. మన వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశాం. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉంది. మా ప్రభుత్వంలో రూ.25కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు కూడా వాడుకోలేకపోతున్నారు. యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే. మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తాం. అధికారంలోకి వచ్చాక ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం' అని రైతులకు హామీ ఇచ్చారు.

**అకాల వర్షానికి భారీ నష్టం..**

శనివారం రాత్రి భారీ ఈదురుగాలులతో కూడిన వర్షానికి అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వైఎస్సార్, ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో ఉద్యాన పంటలకు అపార నష్టం వాటిల్లింది. 4 వేలకు పైగా ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న అరటి పంట నేలకొరిగింది. రెండు జిల్లాల్లోనూ వందలాది



మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. వైఎస్సార్ జిల్లా లింగాల మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీవర్షం కురవడంతో 2,460 ఎకరాల్లో అరటి పంట కూలిపోయిందని, 827 మంది రైతులు తీవ్రంగా నష్టపోయినట్టు ప్రాథమికంగా అంచనా వేశామని ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి చెప్పారు.

**అనంతపురం జిల్లాలో 1,400 ఎకరాల్లో అరటికి నష్టం**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో శనివారం సాయంత్రం నుంచి కురిసిన అకాల వర్షం అరటి, మొక్కజొన్న, బొప్పాయి పంటలను దెబ్బతీసింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురుగాలులకు పంటలు నేలవాలాయి. పుట్లూరు, యల్లనూరు, శింగనమల, పెద్దవడుగూరు, యాడికి మండలాల్లో సుమారు 1,400 ఎకరాల్లో అరటి పంట పూర్తిగా ధ్వంసమైందని ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారావు తెలిపారు. దీనివల్ల వందలాది మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అదేవిధంగా 47 మందికి చెందిన 87.5 ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. తాతిరెడ్డిపల్లె, కోమన్నూతల, ఎగువపల్లె, వెలిదండ్ల, పెద్దకుడాల, కె.చెర్లోపల్లె, రామన్నూతనపల్లె, గుణకణపల్లె, లింగాల తదితర గ్రామాల్లో అరటి పంటలు నేలకూలాయి.

# పోసాని తర్వాత విడదల రజనీ?

**గుంటూరు :** మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతా? పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది. ఎక్కేది ఎప్పుడంటే? 2.20 కోట్లు తీసుకుని... 2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. విడుదల రజనీతో పాటు అప్పటి గుంటూరు ఆర్వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.



ఆరోపణలు రాగా తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందింది. దీంతో ఆ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణకు ఆదేశించారు. విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ నివేదిక సిఫార్స్ మేరకు ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులు ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేశారు. లంచం తీసుకోవడం, అనుచిత లబ్ధి కలిగించడం, నేరపూరిత కుట్ర, బెదిరింపు తదితర అభియోగాలపై అవినీతి నిరోధక చట్టంలోని 7, 7ఏ, ఐపీసీలోని 384, 120బీ సెక్షన్లు మీద కేసు పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఏ1గా విడదల రజిని, ఏ2గా ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, ఏ3గా విడదల రజిని మరిది అయిన విడదల గోపి, ఏ4గా రజిని పీఏ దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చింది. బెదిరింపులు, అక్రమ వసూళ్ల పై తొలుత విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్స్ కు ఫిర్యాదు అందగా.. ఆ విభాగం డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ ప్రాథమిక దర్యాప్తు చేశారు. ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేశారు. కేసు విషయానికి వస్తే.. '2020 సెప్టెంబరు 4న పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విశ్వనాథుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ కండ్రికను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, స్టోన్ క్రషర్ ను మూయించకుండా ఉండాలంటే రజినిని కలవాలని ఆదేశించారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని ఆఫీసుకు వెళ్లి కలిశారు. వ్యాపారం సజావుగా జరగాలంటే అడిగినంత డబ్బులివ్వాల్సిందేనని, మిగతా విషయాలన్నీ తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారికి హుకుం జారీ చేశారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత వారం రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్‌వీఈవో)గా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా తన బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే హడావుడి చేశారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ మెయిన్ ఆఫీసుకు ఈ తనిఖీల గురించి సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక రెడీ చేశారు. జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని మిగతా అధికారులను ఏసీబీకి తెలిపారు. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.

భయపడను...లొంగను

తనపై నమోదయిన కేసులపై మాజీ మంత్రి విడదల రజనీ స్పందించారు. తనపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. బీసీ మహిళ రాజకీయంగా ఎదిగితే కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. తనపై నమోదయిన కేసులన్నీ అక్రమ కేసులేనని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేసులు నమోదు చేశారని విడదల రజని అన్నారు. అక్రమ కేసులకు తాను భయపడనని, న్యాయపోరాటం చేస్తానని విడదల రజనీ తెలిపారు. ఆధారాలు లేకుండా తనపై కేసులు నమోదు చేశారంటూ విడదల రజనీ ధ్వజమెత్తారు. కేసులకు భయపడి తాను రాజకీయంగా లొంగిపోనని తెలిపారు. తాను వైసీపీలోనే ఉంటూ పోరాటం సాగిస్తానని విడదల రజనీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని విడదల రజనీ అన్నారు.

## తాగునీటి ఎద్దడి కన్పించకూడదు

-మొదటిపేజీ తరువాయి

తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

## పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

28 వరకు స్టాల్స్ ఏర్పాటుకు అవకాశం కల్పించింది. ఎంపీలు అల్పాహారం తీసుకునే సంగం కాంటీన్‌లో గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసింది. లోకసభ కాంటీన్‌లో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అరకు స్టాల్ ప్రారంభించారు. రాజ్యసభ కాంటీన్‌లో వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జోయల్ ఓరం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ, బీజేపీ ఎంపీలు హాజరయ్యారు.

ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ..

పార్లమెంట్‌లో అరకు వ్యాలీ కాఫీ స్టాల్స్ సోమవారం ఏర్పాటు అయ్యాయని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. తూర్పు కనుమల నుండి భారత దేశ పార్లమెంట్ వరకు అరకు వ్యాలీ కాఫీ ప్రస్థానం దేశంలో ప్రతి ఒక్కరికీ తెలుస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఏపీ రాష్ట్ర గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతుందని, వారి స్వహస్తాలతో పండించిన కాఫీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి నిలయమైన భారత పార్లమెంట్‌లో ఎంపీలు అందరినీ అమోఘమైన రుచితో మైమరపించబోతుందన్నారు. ఈ స్టాల్స్‌ను కేంద్ర మంత్రులు.. ప్రారంభం చేయడం సంతోషంగా సంతోషంగా ఉందని కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సంధ్యా రాణి, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,కమ్యునికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని, ఏపీ కూటమి ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు బ్యాంకు అకౌంట్‌లో పింఛన్ జమ




-మొదటిపేజీ తరువాయి

వార్డు సచివాలయాల ద్వారా డిజిటల్ కార్డుల పంపిణీ, విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం ధృవపత్రాల జారీ, ప్రధాన మంత్రి దివ్యాస కేంద్రాల (పిఎమ్‌డికెలు) స్థాపన తదితర వాటిపై మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో 5 ప్రధానమంత్రి దివ్యాస కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, వీటిని విజయవాడ, విశాఖ, ఒంగోలు, తిరుపతి, కర్నూలులో ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు.

కేంద్ర సహకారంతో రాష్ట్రంలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు.

## కొరకురాని కొయ్యిగా కొలికపూడి

**విజయవాడ :** నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకముందే వంద ఆరోపణలు ఆయన ఎదుర్కొన్నారు. అది కూడా ప్రత్యర్థుల నుంచి కాదు. సొంత పార్టీ నేతలు, కూటమి పార్టీల నాయకుల నుంచి ఆయన ఆరోపణలు ఎదుర్కొనడం టీడీపీ నాయకత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే పలు మార్లు పంచాయతీ కొలికిపూడి వివాదాలపై చేయడం, క్రమశిక్షణ కమిటీ ముందు హాజరు కావడం వంటివి జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు మార్లు హెచ్చరించినా కొలికపూడి శ్రీనివాసరావు వైఖరిలో మార్పు రావడం లేదు. వరస వివాదాల్లో చిక్కుకోవడంతో పాటు తానే నియోజకవర్గంలో మోనార్క్ లాగా వ్యవహరిస్తుండటంతో పార్టీ పెద్దలు కూడా ఏమీ చేయలేక, చర్యలు తీసుకోలేక చేతులెత్తేస్తున్నట్లే కనపడుతుంది. చాలా రోజుల తర్వాత తిరువూరు నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించింది. అయితే ఆ విజయం సాధించామన్న ఆనందం మాత్రం పార్టీ నేతలు, శ్రేణుల్లో కొలికపూడి శ్రీనివాసరావు మిగల్చడం లేదు. ఎన్నికయిన నాటి నుంచి ప్రతిదీ వివాదమే. ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆయన పోస్ట్ చేస్తున్న వీడియోలు కూడా వైరల్ గా మారడంతో పార్టీ పెద్దలు అక్షింతలు వేశారు. బెల్ట్ షాపులంటూ దాడులు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా నిర్వహించడంతో పాటు రహదారులపై కూర్చుని నిరసన వ్యక్తం చేయడం వంటి వాటిపై పార్టీ నాయకత్వం విచారణకు ఆదేశించింది. అదే సమయంలో ఒక దళిత మహిళను అవమానించారంటూ ఆమె ఆత్మహత్యాయత్నం చేయబోవడంతో అది కాస్తా పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తిరువూరు నుంచి టీడీపీలోని ఒక వర్గం వచ్చి నేరుగా చంద్రబాబు నాయుడును కలిసి కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. అప్పుడే చంద్రబాబు నాయుడు కొలికపూడిని హెచ్చరించారు. అమరావతి రాజధాని కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారన్న ఏకైక కారణంతోనే పార్టీ నేతలను పక్కన పెట్టి కొలికపూడి శ్రీనివాసరావుకు టిక్కెట్ ఇస్తే గెలిచిన తర్వాత తమకు ఇబ్బందిగా మారారంటున్నారు టీడీపీ నేతలు. కొలికపూడి తన వైఖరిని మార్చుకోకపోతే పార్టీ నియోజకవర్గంలో తీవ్రంగా నష్ట పోతుందని కూడా వారు చెబుతున్నారు తాజాగా జనసేన పార్టీకి చెందిన తిరువూరు నేత ఒకరు కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశారు. తనను చంపేందుకు కొలికపూడి సుపారీ ఇచ్చారని కూడా జనసేన నేత ఆరోపణలు చేయడంతో పాటు కొలికపూడి శ్రీనివాసరావు అనేక అవినీతి పనులకు పాల్పడుతున్నారని, అనేక మంది నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించడం ఇప్పుడు కూటమికి ఇబ్బందికరంగా మారింది. స్థానిక టీడీపీ నాయకత్వంతో పడకపోవడం, కూటమి నేతలను కొలికపూడి కలుపుకుని పోకుండా తనకు ఇష్టమున్న వాళ్లకే పదవులు కట్టబెడుతుండటం వంటి కారణాలతోనే ఆయన వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారని తెలిసింది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా "డాక్టర్ స్వర్ణ గీత"

## సిఎం, డిప్యూటీ సిఎం లకు ప్రత్యేక కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 24)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా పొదిలి కి చెందిన డాక్టర్ స్వర్ణ గీతను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం టి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన జీఓ కాపీని ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. పొదిలి మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పొదిలి పట్టణ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించారు. ఆ నాటి నుంచి ఆమె పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశారు. ఆమె పని తనాన్ని గుర్తించిన టీడీపీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2014 తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆమెను రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మెంబర్‌గా నియమించారు. నేడు మరలా తెలుగుదేశం ప్రభుత్వంలో తిరిగి ఆమెను మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ కౌన్సిల్ మెంబర్, డాక్టర్ స్వర్ణగీత షణ్ముఖ వెలుగు ప్రతినిధితో మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఉన్నత పదవిని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు తాను కృతజ్ఞురాలినని, పార్టీకి తాను మరింత సేవ చేసి తెలుగుదేశం పార్టీకి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# నక్షా ప్రోగ్రాంకు ఎన్నికైన ఒంగోలు మున్సిపాల్టీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)



నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జ్ బేస్డ్ సర్వే ఇన్ హెబిటేషన్స్ ఇన్ అర్బన్ ఏరియాస్ (నక్షా) ప్రోగ్రాం క్రింద గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌లోని 10 మున్సిపాలటీలు ఎంపికయ్యాయి. వాటిలో ఒంగోలు నగరపాలక సంస్థ ఒకటి. ఈ పథకం కింద అర్బన్ ప్రాపర్టీస్‌ను డిజిటిలైజేషన్ చేస్తారు. డిజిటిలైజేషన్ పూర్తి చేసుకున్న పురపాలక సంఘాలకు కేంద్రప్రభుత్వం మూడు విడతలలో రూ.30 కోట్ల చొప్పున సంబంధిత పురపాలక సంఘానికి ఇన్సెంటివ్‌గా అందజేస్తారు. ఈ పథకం కింద ఒంగోలు నగరపాలక సంస్థ లోని హెబిటేషన్స్ అన్నియు డ్రోను కెమారాతో ఇమేజస్ తీసుకున్నారు. ఈ ఒఆర్ఐ (ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్ ల ఆధారంగా ఇంటింటి సర్వే నిర్వహించడానికి టీములు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ టీములు రోజు వారీగా నిర్దేశిత ప్రాంతాలలో ఒఆర్ఐ ఆధారంగా ఇంటింటి పాలిగాన్స్‌ను రోవర్ల సహాయంతో తయారు చేస్తారు. దీనిని గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ అంటారు. దీనికి సుమారు 45 రోజుల సమయం తీసుకొని పూర్తి చేస్తారు. రోవర్లు తక్కువగా వున్న నేపథ్యంలో రాష్ట్రపురపాలక సంఘాల డైరెక్టర్ ఆదేశాల మేరకు ఇతర పురపాలక సంఘాల నుండి 15 రోవర్లు సమకూర్చుకోవడం జరిగింది. ఈ నక్షా పథకం వలన ప్రజల ఆస్తులకు రక్షణ వుండడమే కాక సరిహద్దుల గొడవలు శాశ్వతంగా వుండవు. కావున 26.03.2025 నుండి రోవర్లు సహాయంతో సర్వేకు వచ్చే సెక్రటరీల టీమ్‌కి ప్రజలు సహకరించాల్సిందిగా కమీషనర్ కె వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# మార్కాపురం ఏఎంసీ చైర్మన్‌గా మాలపాటి వెంకట్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 24)

మార్కాపురం ఏఎంసీ చైర్మన్‌గా మాలపాటి వెంకట్‌రెడ్డి పేరు దాదాపు ఖరారు అయ్యింది. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి టీడీపీ నియోజకవర్గంలోని టీడీపీ కూటమి ముఖ్య నాయకులతో చర్చించి ఖారారు చేసినట్లు తెలుస్తుంది. అందరి అభిప్రాయాలు సేకరించిన అనంతరం మాలపాటి వెంకట్‌రెడ్డి పేరు ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. మాలపాటి వెంకట్‌రెడ్డి టీడీపీ సీనియర్ నాయకుడుగా 30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. అంతే కాకుండా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి, వెలిగొండ జలాల సాధన కోసం అప్పటి ప్రతిపక్ష నేత అయిన కందుల నారాయణరెడ్డి చేపట్టిన పాదయాత్రలో మాలపాటి వెంకట్‌రెడ్డి నియోజవర్గం మొత్తంలో కందుల వెంట నడిచి అన్ని విధాలుగా ఆయనకు అండగా నిలిచారని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. గత ఎన్నికల్లో పార్టీ కోసం విశేష కృషి చేశారు. కష్టపడి పని చేసే నాయకుడికే కందుల పట్టం కడుతన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు ఏఎంసీ చైర్మన్ పదవికి వెంకట్‌రెడ్డి పేరును పార్టీ నేతలందరూ ఏకగ్రీవంగా ఆమోదించటం ఆనందదాయకమన్నారు. మిగిలిన కమిటీ సభ్యుల పేర్లు కూడా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి త్వరలో ఖరారు చేసి అధిష్ఠానానికి పంపనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ఏఎంసి చైర్మన్ ఎంపిక ఏప్రియల్ మొదటి వారంలో ఉండవచ్చని అధిష్ఠానం పెద్దలు తెలిపారు.

# హత్య రాజకీయాలు ప్రోత్సాహించేది మీ పార్టీ కదా

### అసెంబ్లీకి వెళ్లకుండా దొంగ సంతకాలు చేసింది నువ్వు కదా

### ఎమ్మెల్యే చంద్రశేఖర్ పై ఫైర్ అయిన టిడిపి నాయకులు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 24)

యర్రగొండపాలెం నియోజకవర్గంలో మీ పార్టీ వాళ్ళని మీరే కిడ్నాప్ చేసుకోవడానికి ప్రయత్నించి ఆ బండాన్ని టిడిపి పై మోపడం అంతకన్నా సిగ్గుచేటు లేదని టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ మోటకట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్నంలోని టిడిపి కార్యాలయంలో త్రిపురాంతకం మండల టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్రిపురాంతకం లోని అంబేద్కర్ నగర్ కు చెందిన మలపతి సురేంద్రబాబును చంపేందుకు ప్రయత్నించడం నిజం కాదా అని ప్రశ్నించారు. మాల నా కొడకల్లారా అంటూ కులం పేరుతో దూషించలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆళ్ల ఆంజనేయ రెడ్డి చేసిన అరాచకాలు ప్రజలందరికీ తెలుసు అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఎంపీటీసీలను సైతం భయభ్రాంతులకు గురి చేసి ఎంపీపీ పీఠం

4

# బ్లూ ఫ్లాగ్ బీచ్ ఉన్నత ప్రమాణాలు నిర్వహించాలి

(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం, మార్చి 24)




"బ్లూ ఫ్లాగ్ బీచ్ ప్రధానంగా ఉన్నత ప్రమాణాలను నిర్వహించడం ద్వారా ఇతర దేశాల నుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది. స్థానికులు ఎలా వస్తున్నారో, బయటి దేశాల నుండి వచ్చేవారికి ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో అనేది కీలకం. ఇక్కడ భద్రత, పర్యావరణ శుభ్రత, ప్రమాణాలు సక్రమంగా ఉంటేనే విదేశీ పర్యాటకులు ఆకర్షితులవుతారు. ఈ ప్రమాణాలను కాపాడుకోవాలని ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సూచించారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఈ క్రింది విషయాలు మీడియాకు వివరించారు. భారతదేశంలో 13 బ్లూ ఫ్లాగ్ బీచ్లలో ఇదీ ఒకటి. నేను గత డిసెంబర్ 26, 27, 29 తేదీల్లో ఈ బీచ్ను సందర్శించాను. కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ముందుగా గుర్తించిన కొన్ని లోపాల వల్ల కొంత ఇబ్బంది ఎదురైంది. కానీ, అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకున్నారు. డిసెంబర్ 28న నేను చూసిన దృశ్యాలకు, ఇప్పటికి (జనవరి-మార్చి) మధ్య గల వ్యత్యాసం చాలా గమనించదగ్గది. బీచ్ను మరింత మెరుగుపరిచారు. ఈ ప్రమాణాలను కొనసాగించాలి. గత ప్రభుత్వం కాలంలో కొన్ని పొరపాట్లు జరిగాయి. వాటిని సరిదిద్దడంలో కొంత ఆలస్యం జరిగింది. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారాయి. స్థానిక నాయకులు, ప్రజలు కూడా తమ సహకారం అందించాలి. బ్లూ ఫ్లాగ్ బీచ్ నిర్వహణలో కొన్ని తాత్కాలిక ఇబ్బందులు ఉండవచ్చు, కానీ దీర్ఘకాలిక లాభాల కోసం కొంత రాజీ పడాలి. ప్రజల జీవన ప్రమాణాలు, వారి సౌకర్యాలు ప్రభావితం కాకుండా చూసుకోవడం ముఖ్యమన్నారు. ఇక్కడ కొన్ని సవాళ్లు ఉన్నాయి. వాటిలో టెంకాయలు కొట్టడం, డస్ట్ బిన్లను ఉపయోగించకపోవడం వంటి సామాజిక ప్రవర్తనలు మారాలి. భారతీయ సమాజంలో నియమాలను పాటించడం గురించి ఒక అసహనం ఉంది. కానీ

గత ప్రభుత్వం ఈ బీచ్‌ను నిర్లక్ష్యం చేసింది
కానీ ఇప్పుడు మనం దాన్ని పునరుద్ధరిస్తున్నాం
సీఎం చంద్రబాబు నాయకత్వంలో
టూరిజం రంగం అభివృద్ధి
ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ మనస్తత్వం మారుతోంది. టూరిజం రంగం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. మన మంత్రులు, అధికారులు ఈ దిశగా కృషి చేస్తున్నారు. స్థానిక ప్రజలు, పత్రికా మిత్రులందరూ ఈ ప్రయత్నంలో భాగస్వాములవ్వాలి. బ్లూ ఫ్లాగ్ బీచ్ ప్రమాణాలు కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం. ఏదైనా సమస్య ఉంటే, దాన్ని అధికారులకు తెలియజేయండి. ఇది మనందరి గౌరవం. గత ప్రభుత్వం ఈ బీచ్ను నిర్లక్ష్యం చేసింది, కానీ ఇప్పుడు మనం దాన్ని పునరుద్ధరిస్తున్నాము. చివరగా, అభివృద్ధికి కావలసినది సహకారం మాత్రమే. అధికారులు, ప్రజలు, ప్రతినిధులు కలిసి పనిచేస్తేనే ఈ లక్ష్యం సాధ్యం. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన అందరికీ నా కృతజ్ఞతలు అని ముగించారు. ఈ కార్యక్రమంలో నాతోపాటు ముఖ్య అతిథిగా మన మంత్రి, సోదరులు కందుల దుర్గేష్, అధికారులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలు ప్రోత్సాహించేది మీ పార్టీ కదా

కోసం అర్రులు చాచటం నిజం కాదా అని ప్రశ్నించారు. కేవలం ఆంజనేయ రెడ్డి వ్యక్తిగత స్వార్థం కోసం అరాచకాలు సృష్టిస్తుంటే మందలించాల్సింది పోయి అతన్ని ఎందుకు వేసుకో రావడం వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ కి చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు. అబద్ధాలు చెప్పటమే ఈ ఎమ్మెల్యే పని అని వివరించారు. అసెంబ్లీలో దొంగ సంతకాలు చేయడం నియోజకవర్గంలో రౌడీలను ప్రోత్సహించడం ఎమ్మెల్యే నైజం కాదా అని ఆయన మండిపడ్డారు.




# 31లోపు రేషన్ కార్డుదారుల ఈ కేవైసీ చేసుకోవాలి

## లేదంటే భవిష్యత్తులో ఇబ్బందులు

## పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలు

**(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 24)**



రేషన్‌కార్డు లబ్ధిదారులకు ఈ కేవైసీ ప్రక్రియను ఈ నెల 31 వరకు తేదీలోపు పూర్తి చేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లాల కలెక్టర్లు పౌరసరఫరాల అధికారులకు సర్క్యులర్ జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఈ కేవైసీ ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేయాల్సి ఉంది రేషన్ డీలర్లు తహసిల్దార్‌డిఎస్‌ఓల కలెక్టర్లు సివిల్ సప్లయర్స్ లాగిన్‌లో ఈ కేవైసీ యూనిట్లో అందుబాటులో ఉన్నాయి. గ్రామ వార్డు సచివాలయ మొబైల్ యాప్, రేషన్ షాపులోని ఈ ఫోన్ పరికరాల ద్వారా ఈ కేవైసీనే అప్‌డేట్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లల మినహా మిగిలిన లబ్ధిదారులందరినీ ఈకేవైసీ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. లేకపోతే రేషన్ కార్డుదారులకు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్చరికలు జారీ చేశారు. కాబట్టి మన ప్రజలు అందరూ సహకరించికొని ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవలసిందిగా కోరారు.

# అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

## సమస్యలు విన్నవించుకున్న 48 మంది అర్జీదారులు

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 24)**

అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 48 మంది అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణపై అవగాహన

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 24)**

కొండపి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ బిపై మూడు రోజులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సిడిపివో మాధవి లత తెలిపారు. మొదటి రోజు సెక్షన్ లో భాగంగా ఒకటి నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధి మేధాభివృద్ధి అంగన్వాడి కేంద్రంలో జరిపే పూర్వ ప్రాథమిక విద్య తో పాటు ఆటపాటలతో మెరుగైనవిద్యను నేర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాధవి, విక్టోరియా రాణి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# బెట్టింగ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 24)**

ఐపీఎల్ నేపథ్యంలో బెట్టింగ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దారవీడు మండల ఎస్ఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. పెద్దారవీడు మండల పరిధిలో బేట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆన్లైన్ బెట్టింగ్లు,గుంపులు, గుంపులుగా కూర్చోని సెల్ చూస్తూ బెట్టింగ్ లు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడడమే గాక, డబ్బులు పోగొట్టుకుని దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. చుట్టుపక్కల ఇళ్లలో గానీ, షాపుల్లో గానీ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. క్రికెట్ బెట్టింగ్ల గురించి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అలాగే డయల్ 100, 112 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చునని సూచించారు.




# పలు కుటుంబాలను పరామర్శించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 24)**

జె పంగులూరు మండలంలోని కొండమంజులూరు గ్రామంలో చిలుకూరి రంగయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా, నేడు దశదిన కార్యక్రమం సందర్భంగా హాజరై రంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్. ముప్పవరం గ్రామంలో ఇటీవలే కూలి పనుల నిమిత్తం పొలం వెళుతున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడి గాయాలపాలైన చింతల లక్ష్మమ్మా, వలపర్ల భారతి, పాలపర్తి సుభాషిణి లను వారి నివాసాలకు వెళ్లి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు. అదేవిధంగా ప్రమాదంలో మరణించిన షేఖ్ ఆశ్రీబూన్ ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముప్పవరంలోనే వినుకొండ భాస్కరరావు ఇటీవలే గుండె సమస్యతో మరణించగా, సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి భాస్కరరావు మృతి పట్ల సంతాపం తెలిపారు.







# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికే ప్రాధాన్యత

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు ఇన్‌ఛార్జి, మార్చి 24)**

ఆనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు "ముఖ్యమంత్రి సహాయ నిధి" ఒక భరోసా ఇస్తుందని అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 4వ విడతలో సుమారు రూ. 23,89,836-00 లక్షలు మంజూరు చేయించారు. సోమవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. పేదల ఆరోగ్యానికే ఎన్డీయే కూటమి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎవరు అధైర్య పడొద్దని, ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని, పేదలకు మేలు చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

# బుల్ డోజర్, మూడు ట్రాక్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 24)**

బాపట్ల పురపాలక సంఘం నూతనంగా కొనుగోలు చేసిన బుల్ కంపెనీకి చెందిన బుల్ డోజర్, 3 ట్రాక్టర్లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల పట్టణాన్ని దోమల రహిత మున్సిపాలిటీగా తయారు చేస్తామన్నారు. ప్లాస్టిక్ రహిత బాపట్లగా తయారు చేసుకోవడానికి ఎంతో కఠినంగా వ్యవహరిస్తున్నా మన్నారు. ప్లాస్టిక్ వ్యాపారం చేసే వ్యాపారస్తుల ఇకపై ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తే సహించేది లేదన్నారు. ఒక సుందరబాపట్ల, ఒక దోమల రహిత బాపట్ల, ఒక ఆహ్లాదకరమైన బాపట్లను తయారు చేసుకోవడానికి ముందుకు వెళతామన్నారు. రాబోయే రోజుల్లో ఒక మంచి బాపట్ల తయారు చేయాలని ఒక దృఢమైన సంకల్పంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## మహాసభ లోగోను ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి ఈశ్వరయ్య

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**




తిరుపతి నగరంలో మే 15 నుంచి 18 వరకు జరిగే అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహా సభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగోను ఈశ్వరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో మే 15 నుంచి 18 వరకు అఖిల భారత యువజన సమాఖ్య 17 వ జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, మొదటి రోజు దేశ నలుమూలల నుంచి వచ్చే వేలాది మంది ఏఐవైఎఫ్ నాయకులు కార్యకర్తలతో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించి అనంతరం అన్ని రాష్ట్రాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొంటారని, ఈ మహాసభలలో నేడు భారతదేశంలో విపరీతంగా పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య పైన, మతం పేరుతో జరుగుతున్న దాడులపైన, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుపరం చేస్తూ దేశం లోని యువతను శాశ్వత నిరుద్యోగులుగా మారుస్తున్న కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వ విధానాల పైన సుదీర్ఘంగా మూడు రోజులపాటు చర్చించి, భవిష్యత్తులో భగత్సింగ్ నేషనల్ గ్యారెంటీ ఎంప్లాయ్మెంట్ యాక్ట్ తీసుకువచ్చి దేశంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేయడానికి 17వ జాతీయ మహాసభలు వేదిక కానున్నాయి. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో యువతీ,యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు యం.యల్.నారాయణ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో దేశంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ఒక ప్రభుత్వ రంగ సంస్థను కూడా నెలకొల్పలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు విభజన హామీల్లో భాగమైన దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరిలో నిమ్జ్ పరిశ్రమ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, ఎన్నికల హామీల్లో భాగమైన నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకుండా మోసం చేస్తుందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు చేస్తున్న మోసాలపై యువతలో చైతన్యం నింపేందుకు నిరుద్యోగ సమస్యపై పోరాటాలకు కొనసాగించడానికి తిరుపతిలో జరిగే 17వ మహాసభలు వేదిక కానున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరుణానిధి ప్రభాకర్ నాయకులు రాంబాబు గులాం, నాగరాజు, సుబ్బారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ డిఫెన్స్ పై విద్యార్థినులకు అవగాహన







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**

ఆత్మ రక్షణపై ప్రతి ఒక్క విద్యార్థినికి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం శక్తి బృందాలు సిబ్బంది



శామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు తెలియజేసి ఆత్మరక్షణ గురించి నిపుణులైన శిక్షకులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి సమాజంలో మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, మహిళలపై దాడి జరిగే సమయంలో రక్షించుకోవడం చాలా అవసరమని, ఇందు నిమిత్తం సెల్ఫ్ డిఫెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సెల్ఫ్ డిఫెన్స్ ప్రతి మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి బృందాలు సిబ్బంది తెలిపారు. ప్రతి విద్యార్థిని ఫోన్లో శక్తి యాప్‌ను నిక్షిప్తం చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేసి ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసులు యొక్క సహాయ, సహకారాలు పొందగలరని తెలియజేశారు. ఎస్ఓఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా, మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీ యొక్క సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారని తెలిపారు.

# పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు విద్య ముఖ్యం

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 24)**



మండలంలోని ముండ్లమూరి వారి పాలెం గ్రామంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ్ బి-పడాయిబి కార్యక్రమం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారులకు పోషణతో కూడిన విద్యను అందించాలని, ప్రస్తుత పరిస్థితిలో పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు విద్య కూడా ముఖ్యమని, ఇది సాధారణంగా కాకుండా విద్యార్థులకు అర్థమయ్యేలా ఉండాలన్నారు. సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమంలో బి.సుచరిత అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీజీ ఎంపవర్ ఇండియా సంస్థ బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఆనం




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)**

అన్ని రకాల వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలకు అవసరమైన టెక్నాలజీని అందించడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో చంద్రకాంత్ రెడ్డి డిజి ఎంపవర్ ఇండియా అనే సంస్థను



నెల్లూరులో నెలకొల్పుతున్నారు రాష్ట్ర దేవాదయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. వారి నివాసంలో జరిగిన కార్యక్రమములో ఆ కంపినినీకి సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభిస్తున్న ఈ సంస్థ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సంస్థ ఫౌండర్ చంద్రకాంతిరెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ ముదిరాజ్ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పిఎల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అసత్య కథనాలు రాస్తే చూస్తూ ఊరుకోం

## కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**

ప్రకాశం కమ్మవారి సేవా సంఘం పై విషం కక్కిన నీలి పత్రికపై విరుచుకుపడ్డారు కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ. అసత్య కథనాలు రాస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సంఘ కార్యాలయంలో సదరు నీలి పత్రిక పై సంఘ సభ్యులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కమ్మవారి సేవాసంఘం సమావేశం పై నీలి పత్రిక విషపు రాతలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ తెలిపారు. కమ్మవారి సేవాసంఘం సమావేశం పై నీలి పత్రికలో వచ్చిన కథనంపై కమ్మవారి సేవాసంఘం కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండవ మురళీ కృష్ణ మాట్లాడుతూ ఒంగోలులోని ఓ ప్రముఖ హోటల్లో జరిగిన కమ్మవారి ఆత్మీయ సమావేశంలో సేవా కార్యక్రమాలపై సమీక్షంచుకున్నామని, అ సమావేశంలో ఉభయ రాష్ట్రాల ప్రముఖులు వచ్చారని, అ సమావేశంలో సేవ కార్యక్రమాలపై చర్చించామని, సమావేశం పై నీలి పత్రికలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పై అసంతృప్తిగా ఉన్నట్లు చిలువలు, పలువలు రాసారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. దామచర్ల జనార్దన్ తమ లీడర్ అని, ఆయనతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. దామచర్లకు తమకు ఏవో పొరపచ్చాలున్నట్లు రాయడం మీడియా విలువలను దిగజార్చినట్లు పేర్కొన్నారు. ఇటువంటి రాతల పై పరువు నష్టం దావా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కమ్మవారి సేవా సంఘానికి పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, కమ్మ సంఘం పేద విద్యార్థులకు, అనాధలకు సేవచేసేందుకే ఈ సంఘం ఆవిర్భవించిందన్నారు. కొంత మంది కావాలనే విషం కక్కుతున్నారని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు మాట్లాడుతూ పత్రికా విలువలను దిగజారుస్తున్న నీలి పత్రిక వ్యవహారం దుర్మార్గమని అన్నారు. కమ్మవారి సేవా సంఘం మున్ముందుకు వెళ్ళే విధంగా ప్రణాళికలు రూపొందించుకునే సందర్భంగా సమావేశం జరుపుకున్నామని, సదరు నీలి పత్రికకు ఎవ్వరూ ఆహ్వానం పంపలేదని, అటువంటిది సమావేశానికి రాకుండానే అసత్యాలు వండి వార్చడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే దామచర్ల సహాయ సహకారంతోనే ముందుకు వెళున్నట్లు తెలిపారు. కమ్మ వారి సేవా సంఘానికి, దామచర్లకు గ్యాప్ తీసుకు వచ్చే కుట్రలో భాగంగానే ఈ విషపు రాతలని అన్నారు. ఇదే విధంగా పిచ్చిరాతలు రాస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో రావుల పద్మజ, కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతిరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకటనారాయణ, గోగినేని శ్రీనివాసరావు, కాశిరావు, దుగ్గినేని వెంకట్రావు, యువజన విభాగం అధ్యక్షులు బోడ్డపాటి వెంకట్, చిమ్మిరి బాలకృష్ణ, యువజన విభాగం కార్యదర్శి వేమూరి వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# క్షయవ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

## వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటా నాయక్

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 24)**

క్షయవ్యాధి నిర్మూలన అందరి బాధ్యత అని వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటా నాయక్ అన్నారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నాయక్ మాట్లాడుతూ రెండు వారాల మించి దగ్గు,జ్వరం,బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా వైద్యుని సంప్రదించాలన్నారు. ప్రస్తుతం మన దేశంలో ప్రతి సంవత్సరం 28 లక్షలు మంది క్షయ వ్యాధికి గురి అవుతున్నారు.ఏటా 13 లక్షలు చనిపోతున్నారు. భారత ప్రభుత్వం దీని నిర్మూలనకై ఈ కార్యక్రమాన్ని ఉదృతం చేసిందన్నారు.క్షయ వ్యాధిని అంత మోదిందిద్దాం.అనే నినాదంతో 2025 కల్లా భారత దేశం క్షయ వ్యాధి రహిత దేశంగా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు.ఆరోగ్య కార్యకర్తలు గృహ దర్శనంలో భాగంగా క్షయ అనగా ఏమిటీ,వాటి లక్షణాలు,ఎలా నివారించవచ్చు,క్షయ ఎలా వ్యాప్తిస్తుంది.క్షయ వ్యాధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి తెలియజేయాలన్నారు. క్షయ వ్యాధిని అరికట్టుట ప్రతి ఒక్కరి కర్తవ్యం దీనిని అరికట్టేందుకు మనందరం భాగస్వామ్యం అవుదాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిబీ సూపర్ వైజర్ కె సౌమ్య, ప్రియదర్శిని, సూపర్ నైజర్ పిపిహెచ్ వెంకటేశ్వర్లు, హెచ్ఐవో హృదయ రంజన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

## విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ ధర్నా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**

2022-23 సంబంధించి బ్యాక్‌లాగ్ పోస్టులను నోటిఫికేషన్‌ను స్పెషల్ డ్రైవ్ కింద 2022 మార్చిలో ప్రకాశం జిల్లా దివ్యాంగుల విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల శాఖ నోటిఫికేషన్ ఇచ్చిందని, మూడు సంవత్సరాలు అయినా ఇంతవరకు పోస్టులు భర్తీ చేయలేదని కోరుతూ విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వారి సమస్యలపై మీడియాతో వారు మాట్లాడారు. నోటిఫికేషన్ వెలువరించినా ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి లేదని వారు ఆరోపించారు. దీనివల్ల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగ నిరుద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని అన్నారు. పలమార్లు విభిన్న ప్రతిభావంతుల శాఖ డైరెక్టర్‌ని కలవడం జరిగిందని, ఎటువంటి చర్యలు తీసుకోకుండా రేపో మాపో అంటూ సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నారని అన్నారు. దీనివలన దివ్యాంగులు పొందవలసిన ఉద్యోగాల్లో రాబోయే ఇంక్రిమెంట్లు ప్రమోషన్లు సర్వీసుల్లో అన్ని విధాలుగా నష్టపోవాల్సి వస్తుందని,ఇన్ని సంవత్సరాలు జాప్యం చేయటం వల్ల అర్హులు నష్టపోతున్నారని అన్నారు. నోటిఫికేషన్ లో ప్రకటించిన టైపిస్టు పోస్టుగాను అర్హులైన కే. శ్యామ్ బాబు, మధుసూదన్ రావు, శ్రీనివాసు మెడికల్ చెకప్ కి వెళ్లి దానిలో ఉత్తీర్ణులైనా ఇంతవరకు పోస్టు ఇవ్వలేదని అన్నారు. దీంతోపాటు నిబంధనకు విరుద్ధంగా నాలుగో వ్యక్తి అయిన పల్లె పృథ్వీరాజును మెడికల్ చెకప్ కు విభిన్న ప్రతిభావంతుల అసిస్టెంట్ డైరెక్టర్ పంపడం జరిగిందని ఈ చర్య నిబంధనకు విరుద్ధమని వారు ఆరోపించారు. ఇప్పటికైనా విభిన్న ప్రతిభావంతుల శాఖ చర్యలు తీసుకొని అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొన్నారు. స్టేట్ ప్రెసిడెంట్ ఎల్ రత్నరాజు, జిల్లా అధ్యక్షులు జి అనిల్ కుమార్,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఇంటూరి అశోక్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలస్వామి, పోతురాజు, కొమ్ము శ్యాంబాబు, సిహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు - పిల్లల సలహా కేంద్రాల నిర్వహణ పై మాగుంట ప్రశ్న

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**



దేశం, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో మహిళల, పిల్లల సలహా కేంద్రాల నిర్మాణం, అభివృద్ధి, పధకాలు, కేటాయించిన - వాడిన నిధుల, పనితీరు ,సిబ్బంది గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళలు, పిల్లల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి, సావిత్రి ఠాకూర్ సమాధానమిస్తూ దేశంలో హింసకు గురైన మహిళలకు మద్దతు, సహాయం అందించడానికి ఏర్పాటైనది "వన్ స్టాప్ సెంటర్లు (సలహా కేంద్రాలు) పథకం". ఈ సెంటర్లలో రక్షణ, వైద్య, చట్టపర, మానసిక, తాత్కాలిక వసతి, కౌన్సిలింగుతో సహా అనేక రకాల సేవలు అందించబడుచున్నవని, అవసరాన్ని బట్టి ఈ కేంద్రాలు నిర్వహించబడతాయని, ప్రతి జిల్లాలో ఒక కేంద్రం ఉండేటట్లుగా కేంద్రం రాష్ట్రాలను ప్రోత్సహిస్తుందని, నేరాల రేటు అధికంగా వుండే జిల్లాలలో, పెద్ద భౌగోళిక ప్రాంతాలలో మరియు ఆకాంక్ష జిల్లాలో అదనపు కేంద్రాలు నడుపబడతాయని తెలిపారు. దేశంలోని పిల్లల శ్రద్ధ, సంరక్షణకు చదువు, శిక్షణ, వినోదం, ఆరోగ్యం, సలహా, దత్తత, పెంపకం, మానసిక ఆరోగ్యం వంటి పలు సేవలను అందించుటకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను "మిషన్ వాత్సల్య పథకం ద్వారా అమలు చేయుచున్నదని తెలిపారు. అన్ని పథకాలకు నూరుశాతం ఆర్థిక సహాయాన్ని రాష్ట్రాలకు కేంద్రం అందిస్తుందని, అన్ని పథకాలను రాష్ట్రాలు అమలుచేస్తాయని తెలిపారు. దేశం మొత్తంలో 894 వన్ స్టాప్ సెంటర్లు ఆమోదించబడగా, 802 నిర్వహణలో వున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో ఆమోదించబడిన 26 కేంద్రాలన్నీ నిర్వహణలో వుండగా, ప్రకాశం జిల్లాలో ఆమోదించిన 1 కేంద్రం నిర్వహణలో వున్నదని, గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1,394.15 లక్షల నిధులు ఇవ్వడం జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు.

# పట్టణంలో మౌలిక వసతులకు పెద్దపీట





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 24)
కందుకూరు పట్టణం 30వ వార్డు నాంచారమ్మ కాలనిలో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు , డ్రైన్‌కు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని శంకుస్థాపన చేశారు. కందుకూరు పట్టణంలోని ఓ వి రోడ్ లో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన చలివేంద్రం ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.

**కందుకూరు పట్టణంలో రూ.1.37 కోట్ల నిధులతో వివిధ పనులకు శంకుస్థాపన**
**చలివేంద్రం ప్రారంభించిన**
**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు పట్టణంలోని పాములూరు రోడ్ సర్కిల్లో 1.07 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న జంక్షన్ అభివృద్ధి, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. తొలుత శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకి అధికారులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎనిమిది నెలల్లో సుమారు 6 కోట్ల రూపాయలతో పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేసామని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని దానిలో భాగంగా పాములూరు రోడ్ జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ చేస్తున్నామని మరియు భవిష్యత్తులో పట్టణంలోని అన్ని జంక్షన్స్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు



చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓ.వి రోడ్డు లో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన అక్కడ ఏర్పాటు చేసిన మజ్జిగను స్థానికులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, గొంది నరసింగరావు, మొదడుగు వెంకటేశ్వర్లు, వడ్డెళ్ళ రవిచంద్ర, అప్పనపోయిన వెంకట నరసింహం, సవిడిబోయిన వెంకటకృష్ణ, మంచిరాజు వెంకట మురళీకృష్ణ, నల్లబోతుల మురళి, అత్తంటి శివకృష్ణ, గుర్రం మాల్యాద్రి, వడ్డేవల్లి వెంకటరావు, పీలా శ్రీనివాసరావు, రావూరి రామకోటయ్య, గుర్రం మల్లికార్జున, అత్తంటి శ్రీహరి నాయుడు, అత్తోట మధుబాబు, నల్లూరి సూర్యనారాయణ, చుండూరి శ్రీనివాసరావు, మేడా మల్లికార్జున, కొత్తూరు వెంకట సుధాకర్, మురారిశెట్టి వెంకట సుధీర్, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు సత్కారం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)
డివిజన్ స్థాయి అట్రాసిటీ కమిటీలో రెండోసారి మెంబర్‌గా అవకాశం కల్పించిన తిరుపతి జిల్లా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నీ ఆయన ఇంటి వద్ద శాలువాతో సత్కరించారు డివిజన్ స్థాయి అట్రాసిటీ కమిటీ మెంబర్ రావూరు సురేంద్ర. అలాగే గూడూరు పట్టణం, దీవిపాలెం, గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే సునీల్‌నీ సత్కరించారు. రావూరు సురేంద్ర మాట్లాడుతూ నాకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, అలాగే పేదల పక్షాన నిలబడి తన వద్దకు వచ్చిన ప్రతి సమస్యకు



పరిష్కారం చూపి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోను శివకుమార్, జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు ఏసుపాక పెంచలయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బట్టేపాటి వెంకట కృష్ణయ్య, తెలుగు యువత గూడూరు మండలం శ్రీపాదం ఉదయ్ కుమార్, మండల బీసీ సెల్ సన్నిబోయిన రత్నం, నియోజకవర్గ యువత కార్యదర్శి అంకిరెడ్డి రమేష్ రెడ్డి, ఐటిడిపి సభ్యులు చెల్లా శ్రీ వర్ధన్‌రెడ్డి, చింతగుంట కిష్టయ్య, బూత్ కన్వీనర్ దానం శ్యాంబాబు, యువత మాతంగి పెంచలయ్య, కోటేశ్వరరావు, కె సాయి, పి సాయి, భాను ప్రకాష్, ప్రదీప్, వుకాల గోవర్ధన్, బి గోపాల్ యాదవ్, రాజేష్, చక్రవర్తి, రమణయ్య, కుమార్, జి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కిలో గరిష్ట ధర రూ.280



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 24)
మండలంలోని చెరుకూరు, పెరికిపాలెం గ్రామాల నుంచి సోమవారం 360 బేళ్లు తీసుకొని రాగా 142 బేళ్లు కొనుగోలు చేశారు. 28 బేళ్లు తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర రూ.280 పలకగా, కనిష్ట ధర రూ.260 పలికింది. సరాసరి ధర రూ.275.96 పలికింది.

## కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి

గూడూరి ఎరిక్షన్ బాబు
కెఎస్ఎస్ ద్వారా టీడీపీ బలోపేతానికి కృషి
త్రిపురాంతకం మండల టీడీపీ కేడర్‌కు
దిశా నిర్దేశం చేసిన ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 24)
యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన త్రిపురాంతకం మండల పార్టీ శ్రేణుల సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సాధికార సారథులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కేడర్‌కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారథి ఉంటారని, వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారథి కృషి చేస్తారని గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని, కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటానని ఎరిక్షన్ బాబు కేడర్ కు ధైర్యం అందించారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే లక్ష్యమని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల టీడీపీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని ప్రారంభించిన కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 24)
కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సోమవారం ప్రారంభించారు. ఏదైనా పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే మహిళలకు ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. మహిళలు పని ప్రదేశాలలో చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గది తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు, ఇతర పని ప్రాంతాల్లోనూ ఇలాంటి గదులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ డి రాధా మాధవి, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, సిడిపివోలు, డిసిపిఓ పురుషోత్తం, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి మక్కిన బొడియం మృతి

**మృతుడు కొండపి మండలం గుర్రపుడి గ్రామంగా గుర్తింపు**

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 24)
మక్కిన బోడియ్య గొర్రెల కాసుకుంటూ రోజు కూలి పని చేసుకుంటూ ఉండేవాడు. రోజు లాగానే గొర్రెలను తోలుకొని పొలానికి వెళ్ళాడు. సాయంత్రం 5:30 సమయంలో చేలో పురుగు మందు తాగి స్పృహ తప్పి పడిపోయి ఉన్నాడు. అటుగా వెళుతున్న గొర్రెల కాపరి చూసి బోడియ్య కుమారుడు సమాచారం ఇవ్వగా హుటాహుటిన ఆటోలో కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో తీసుకువచ్చారు. డాక్టర్లు వైద్యం అందించిన కాసేపటికి చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు.



# సనాతన ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలి



**ఆధ్యాత్మిక దివ్య ధామం షాంగ్రి లా ఆశ్రమం**
**శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి**
**శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్‌ల ఆకాంక్ష**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ తమ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా ఉత్తర అమెరికాలోని పలు ప్రాంతాలను, ఆశ్రమాలను, ఆలయాలను సందర్శించడంతోపాటు హైందవ సంస్కృతి సనాతన ధర్మం పరిఢవిల్లుతున్న తీరుతెన్నులను ప్రత్యక్షంగా గ్రహించారు. ఉగాది, శ్రీరామ నవమి, హోలీ వంటి పండుగలను అమెరికాలోని హిందువులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న తీరును పరిశీలించారు. ఆలయాలు హిందూ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా చక్కటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇతర ప్రాంతాలలోని హిందువులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తం చేసారు. తమ పర్యటనలో భాగంగా వారు అక్కడి హిందువులతో కలిసి హోలీ సంబరాలలో కూడా పాల్గొన్నారు. బోస్టన్‌లోని ప్రఖ్యాత శ్రీ మహాలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అట్లాంటా నగరానికి సమీపంలో 500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడిన షాంగ్రి లా ఆశ్రమాన్ని వారు సందర్శించారు. ఆశ్రమ సీ ఈ ఓ శశి భూషణ్ వారికి సాదర ఆహ్వానం పలకడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అంద చేసారు. కుర్తాళం పీఠాధిపతి 'పరమహంస పరివ్రాజకాచార్య' శ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి వారి దివ్య ఆశీస్సులతో పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు శశి భూషణ్ వివరించారు. షాంగ్రి లా ఆశ్రమ అభివృద్ధి ప్రణాళికను శశి భూషణ్ ఆలూరు ఝాన్సీ రాణి, డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ లకు వివరించారు. వేద పాఠశాల, గో క్షేత్రం భక్తుల కోసం వసతి గృహాల నిర్మాణం , 100 అడుగుల కంటే ఎత్తయిన జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి భారీ విగ్రహాన్ని స్థూపాన్ని ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను ఆశ్రమం పక్షాన చేపడుతున్నట్లు శశి భూషణ్ వారికి వివరించారు. ఆశ్రమం ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయ, సహకారాలను తప్పక అందజేస్తామని ఆలూరు ఝాన్సీ రాణి,డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ హామీ ఇచ్చారు. షాంగ్రి లా ఆశ్రమం కాలుష్యానికి దూరంగా ప్రకృతి రామణీయకతతో సరోవరాలతో ప్రశాంత వాతావరణంలో తపస్సు జపము, ధ్యానము వంటివి చేసుకునేందుకు.. నిష్ఠతో భగవంతుని ఆరాధించి తరించేందుకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. నిరంతర వేద ఘోషలతో హోమాలతో




భక్తుల ఆధ్యాత్మిక సాధనలతో పరమ పవిత్రమైన ఆధ్యాత్మిక దివ్య ధామమైన షాంగ్రి లా ఆశ్రమాన్ని భక్తులు జీవితంలో ఒక్కసారైనా దర్శించి తరించాలని ఒంగోలు శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటి నుంచి హైందవ సంస్కృతీ సాంప్రదాయాలను.. సదాచారాన్ని నైతిక విలువలను సనాతన ధర్మ విశిష్టతను తెలియ చెప్పేందుకు కృషి చేయాలని సనాతన ధర్మ పరిరక్షణకు కంకణ బద్ధులు కావాలని ఆలూరు ఝాన్సీ రాణి, ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ ప్రబోధించారు.




# త్వరలో వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణం

## మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయ నిర్మాణం

## అందరి సహకారంతో ఆలయ పూర్వవైభవానికి కృషి

## రాష్ట్రంలో 76 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.143 కోట్లు మంజూరు

## రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)

నెల్లూరులో గొప్ప ప్రాశస్త్యం గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించామని, అందరి సహకారంతో ఆయల పూర్వవైభవానికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం నగరంలోని మూలాపేట శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పాలకమండలి సమావేశాన్ని మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ఐదు కుటుంబాలకు చెందిన వారసులు వంశపారంపర్యంగా ఆలయ ధర్మకర్తలుగా పనిచేస్తున్నారన్నారు. గతంలో ఎంతో వైభవంగా భక్తులతో ఆలయం కళకళలాడిరదని, ఆలయంలోని సత్రాల్లో వివాహాలు కూడా అధిక సంఖ్యలో జరిగేవన్నారు. అద్దాల మండపంలో వివాహానికి చాలా డిమాండ్ వుండేదన్నారు. నేడు ఆ పరిస్థితి లేదని, భక్తుల సంఖ్య తగ్గి ఆలనాపాలనా కరువైందన్నారు. ఈ విషయమై ఆగమశాస్త్ర పండితులను సంప్రదించగా ఆలయ ముహూర్తబలం తగ్గడం వలన ఇలా జరగొచ్చని, తిరిగి మంచి ముహూర్తబలంతో ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన, పూజాకార్యక్రమాలు చేపట్టడం వలన ఆలయ పూర్వవైభవం తీసుకురావచ్చని సూచించినట్లు చెప్పారు. పీఠాధిపతుల ఆశీస్సులు, ఆగమశాస్త్ర పండితులు, ఆలయ పాలకమండలి సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారాయణ సూచనలు, సలహాలతో వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. మా కుటుంబానికి ఈ ఆలయంతో ఎంతో అనుబంధం వుందన్న మంత్రి, దేవాదాయశాఖ మంత్రిగా ఆలయ అభివృద్ధికి చర్యలు మొదలుపెట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో 76 ఆలయాల పునర్నిర్మాణానికి 143 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆలయాల పునర్నిర్మాణం నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. సోమశిలలో సోమేశ్వరాలయం పునర్నిర్మాణానికి శృంగేరి పీఠాధిపతి వారిచే శంకుస్థాపన చేసి ఆశీస్సులందించారని, వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమం కూడా పీఠాధిపతుల సమక్షంలో నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే దేవాదాయశాఖ స్తపథులు, చీఫ్ ఇంజనీర్లు ఆలయాన్ని పరిశీలించి మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు చెప్పారు. ఆలయ పాలకమండలి తీర్మానం ఆమోదించి దేవదాయశాఖకు పంపిన వెంటనే, తదుపరి టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు మొదలుపెట్టనున్నట్లు మంత్రి వివరించారు. వేణుగోపాలస్వామి ఆలయానికి భారీగా ఆస్తులు వున్నప్పటికీ నిర్వహణ లోపం, అలసత్వం వల్ల ఆలయ ఆదాయం తగ్గిపోయిందన్నారు. పట్టణాలు, నగరాల్లో వున్న ఆలయాల ఆస్తులకు సంబంధించి త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సమావేశం వుందని, ఈ సమావేశంలో ఆలయాల లీజులకు సంబంధించి కొత్త పాలసీ రూపొందించే అవకాశం వుందన్నారు. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం మినహా అన్ని ఆలయాల్లో ఆస్తుల పరిరక్షణ, భవనాలు, గదుల లీజులు, ఆదాయాన్ని ఆలయాల నిర్వహణకు వినియోగించడం, ఉత్సవాల నిర్వహణ మొదల్కెన అంశాలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి సహకారంతో వేణుగోపాలస్వామి ఆలయ పూర్వవైభవానికి కృషి చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనంకు వేద మంత్రోచ్ఛరణలు, మంగళకర మేళతాళాలలు, ఆలయ మర్యాదలతో అర్చకస్వాములు, ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వేణుగోపాల స్వామివారిని, ఉప ఆలయాలను మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలయ పాలకమండలి చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, కమిటీ సభ్యులు మన్నెం లక్ష్మీనాథ్‌రెడ్డి, తుమ్మల సుమన్ తేజారెడ్డి, ఆనం చంద్రశేఖరరెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాస కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 24)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడులో సోమవారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ముని శంకర స్వామి అతిథి ఉపన్యాశులుగా వచ్చిన డాక్టర్ కే. మాలకొండయ్యని విద్యార్థులకు పరిచయం చేసి సభను ప్రారంభించారు. ఈ సమావేశానికి ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ మాణిక్యరావు అధ్యక్షత వహించారు. కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అతిథి ఉపన్యాసకులుగా విచ్చేసిన కే.మాలకొండయ్య భారత రాజ్యాంగంలో వివరించిన రాష్ట్రపతి గురించి, ఆయనకు గల విశేష అధికారాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

## ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయమ్మ





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 24)

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ పాల్గొని ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్‌లో మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఆమె క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఎన్జీవో హోంలో సభ నిర్వహించి వరల్డ్ టీబీ దినోత్సవం సందర్భంగా జిల్లావైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి బెస్ట్ ఎంప్లాయ్ కింద ఎంపికైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఆహార పొట్లాలు అందించారు. ఈ ర్యాలీలో ఎన్‌టిఈపి స్టాఫ్, ఎన్జీవోస్, సుశీల, పి ఎస్ కే.నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, ఎన్సీసీ, మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, డిఎల్ఏటిఓ అధికారి మహమ్మద్ సాదిక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెట్టవద్దు

## సీఐ అజయ్ కుమార్ విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)

యువత సెల్ ఫోన్ కు బానిసలుగా మారుతున్నారు. సెల్ఫోన్లో కొన్ని వందల బెట్టింగ్ యాప్స్, లింక్స్ ఉండటం వలన ఈజీగా మనీ వస్తుందని అపోహపడి వాటిల్లో డబ్బుల్ని ఇన్వెస్ట్ చేస్తూ వారి కష్టార్జితాన్ని వారి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్ యాప్స్‌లో ఎవరూ కూడా ఇన్వెస్ట్ చేయకూడదని ఒంగోలు తాలూకా పరిధిలోని ప్రజలకు ఒంగోలు పోలీసుల తరఫున సీఐ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. వాటి సమాచారాన్ని దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి తెలియజేయాలని లేదా 1930కి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలన్నారు. బెట్టింగ్ యాప్‌లలో మొదటగా కొంత నగదు గెలిచినట్లుగా ఇస్తారు. ఆ తర్వాత పెద్ద మొత్తంలో మీ దగ్గర నుంచి కలెక్ట్ చేయడం లేదా బెట్టింగ్‌లో పెట్టే విధంగా చేయడం చేసి , మిమ్మల్ని మోసం చేస్తారు.కావున ప్రజలందరూ బెట్టింగ్ యాప్లను వాడడం, వాటిలో ఇన్వెస్ట్ చేయడం ప్రమాదకరమని సీఐ అజయ్ కుమార్ సూచించారు.

# పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమం

## చినగంజాం మండలం చిన్న గొల్లపాలెం గ్రామానికి రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 24)

పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చినగంజాం మండలం చిన్న గొల్లపాలెం గ్రామానికి రానున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. ఏప్రిల్ ఒకటో తేదీన సీఎం పర్యటన ఖరారు నేపథ్యంలో జిల్లా అధికారులతో సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన జయప్రదం చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలోని చిన్నగంజాం మండలం పెదగంజాం రెవెన్యూ గ్రామం చిన్న గొల్లపాలెం గ్రామాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శిస్తారని చెప్పారు. తొలుత వృద్ధులు, ఒంటరి మహిళ, దివ్యాంగులైన లబ్ధిదారులతో మాట్లాడి, వారికి పింఛన్ పంపిణీ చేస్తారు. 45 నిమిషాల పాటు పింఛన్ లబ్ధిదారులతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి గడుపుతారని కలెక్టర్ చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసే ప్రజావేదిక ద్వారా ప్రజలనుద్దేశించి సభలో సీఎం ప్రసంగిస్తారన్నారు. సభ పూర్తి కాగానే ఒక గంట పాటు పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశం అవుతారన్నారు. అనంతరం జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. మొత్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన చినగంజాం మండలంలో నాలుగు గంటలపాటు ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో కార్యక్రమం జయప్రదం అయ్యేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే చిన్న గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్, ఆర్‌డిఓ, డిఆర్‌డిఏ పిడి, డ్వామా పిడి మరికొంతమంది అధికారులు పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. హెలిప్యాడ్ ప్రాంతం, పింఛన్ పంపిణీ చేసే లబ్ధిదారుల నివాస ప్రాంతం, సభా వేదిక, కార్యకర్తల సమావేశం, అధికారుల సమావేశ వేదికలను పరిశీలించాలన్నారు. తనిఖీ అనంతరం ఆ గ్రామంలో సామాజిక వనరులు, అవసరాలు, మౌలిక సదుపాయాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా తక్షణమే చేపట్టే అంశాలపై ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, పథకాల అమలు తీరుపై సంక్షిప్త సమాచారంతో నివేదిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్ డిఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచండి

## జనసేన నాయకులు కిషోర్ గునుకుల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)

నగరంలో ఖాళీ స్థలాల యజమానులు నైతిక బాధ్యత వహించి చుట్టూ ఉన్న వారి గురించి ఆలోచించి వారి స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని జనసేన నాయకులు కిషోర్ గునుకుల సూచించారు. నెల్లూరుని మోడల్ సిటీగా చేయడానికి నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ సహకరించాలని కోరారు. టిడ్కో నివాస నివాసాలకై డిపాజిట్ కట్టిన మహిళ ఆర్థిక పరిస్థితి బాగాలేదు వారి డబ్బులు వెనక్కి ఇప్పించాలని నూనె మల్లికార్జున యాదవ్-జనసేన కోరారు. అక్రమంగా కట్టడాలు నిర్మించే వారి పై తక్షణ చర్యలు అమలు పరచండి అంటూ కార్పొరేషన్‌లో జనసేన నాయకులు మల్లికార్జున యాదవ్,కిషోర్ గునుకుల స్థానిక సమస్యలు పరిష్కరించాల్సింగా కార్పొరేషన్ నందు డిప్యూటీ కమిషనర్ కలిసి సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా గురుకుల కిషోర్ మాట్లాడుతూ తెల్లవారుజామున నుంచి రాత్రి వరకు క్షణం తీరిక లేకుండా నగరం సుందరమయంగా చేస్తామని మోడల్ సిటీగా నిలబెడతామని అనుక్షణం నారాయణ శ్రమిస్తున్నారు వారికి నగరవాసులము నైతిక బాధ్యత వహిస్తూ వారి వారి స్థలాలను క్లీన్గా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉంది. ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా కూడా స్పందించిన యజమానులపై చర్యలు తప్పనిసరిగా తీసుకొని సాటి వ్యక్తులు జీవించేందుకు అవసరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరిచి దోమలు దోమలు లేని నగరాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించండి. కొన్ని సంవత్సరాలుగా ఉన్న అక్రమ అక్రమలపై చర్యలు తీసుకుంటున్నారు అని అధికారులు తెలిపినా రీసెంట్గా అక్రమ కట్టడాలను కూడా తొలగించే విషయమై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయవలసిందిగా డిప్యూటీ కమిషనర్ ని కోరారు. సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ....గతంలో టిడ్కో హౌసులు విషయమై 75 వేల రూపాయల డిపాజిట్ కట్టిన మహిళ ఆర్థిక పరిస్థితి అంతగా సరిగా లేదు వారి కుటుంబ పరిస్థితిని బట్టి ఇంకా ఇళ్ళు కేటాయించని కారణంగా వారి అమౌంట్ తిరిగి ఇప్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ప్రశాంత్ గౌడ్, జనసేన నగర నాయకులు షేక్ యాసిన్, నరహరి, వెంకట్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

## బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## పబ్లిక్ గ్రీవెన్స్‌కు 81 ఫిర్యాదులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)

ప్రజల నుంచి వచ్చే పిర్యాధులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమన్ని జిల్లా ఎస్పీ గారు" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించి, ఆయా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. నిర్ణిత సయమంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, కుంటుంబ సమస్యలు, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పియస్ సీఐ సుధాకర్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనదారులకు చలానా

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 24)

జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆదేశాలతో కొండపిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మోటార్ సైకిల్‌పై పెండింగ్ ఉన్న ఈ చలాన వాహనాలను కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్ అమౌంట్ క్లియర్ చేయించారు. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న వాహనాలకు మెయిన్ రోడ్‌లో క్షుణ్ణంగా తనిఖీ చేసి చలానాలు విధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అంకారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి



**జమిలి ఎన్నికలతో అనేక ప్రయోజనాలు**
**తెలంగాణకు హైదారాబాద్ ఉంటే**
**ఏపీకి చంద్రబాబు నాయుడు ఉన్నారు**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)**

తెలంగాణకు హైదారాబాద్ ఉంటే ఏపీకి చంద్రబాబు నాయుడు ఉన్నారు, అప్పట్లో విజన్ 2020 ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047, పీ4తో ముందుకు ఒకే దేశం - ఒకే ఎన్నికల అంశంపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో నిర్వహించిన వికసిత భారత్ యూత్ పార్లమెంటు సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. 24 పి.హెచ్.డీలు పొందిన అల్లం శ్రీనివాసరావు మన యూనివర్సిటీకి వీసిగా నియమితులు కావడం శుభపరిణామమన్నారు. రాజకీయ జోక్యానికి సంబంధం లేకుండా మంచి విద్యా నిపుణుడిని ప్రభుత్వం మనకు వీసిగా పంపడం ఆనందదాయకమన్నారు. ఒకే దేశం - ఒకే ఎన్నికలు అంశంపై మన యూనివర్సిటీలో రెండు రోజుల సెమినార్ ను చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. విద్యార్థులు తమ సత్తా చాటి జాతీయ స్థాయిలో జరిగే యువజన పార్లమెంటు 2025లో ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షిస్తున్నాను. మన రాష్ట్రంలోనూ 175 మంది యువతతో యువజన అసెంబ్లీ నిర్వహించే సన్నాహాల్లో యువ మంత్రి నారా లోకేష్ బాబు ఉన్నారన్నారు. 1950ల్లో దేశవ్యాప్తంగా పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగేవి, ఆ తర్వాత కాలంలో పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కూలిపోయి మధ్యంతర ఎన్నికలు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా మారిపోయిందన్నారు. పార్లమెంటు ఎన్నికలు జరిగిన తర్వాత ఏటా ఏదో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు వస్తూనే ఉన్నాయన్నారు. ఎన్నికల షెడ్యూల్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఫలితాలు వచ్చి కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకూ కొత్త నిర్ణయాలు ఉండవు, నిధుల కేటాయింపు ఉండదు..ఫలితంగా కీలక సమస్యల పరిష్కారానికి అవాంతరం ఏర్పడుతుంది. ఎన్నికల కారణంగా పరిపాలనకు అవాంతరాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం జమిలి ప్రతిపాదనను తెచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మొదటిసారి సీఎంగా ఉన్న సమయంలో విజన్- 2020 అంటే అప్పట్లో కొందరు హేళనగా మాట్లాడారు.

20 ఏళ్ల తర్వాత అభివృద్ధి గురించి ఇప్పుడెందుకుని రకరకాల వ్యాఖ్యానాలు చేశారు. హైదరాబాద్ లో శంషాబాద్ విమానాశ్రయం, అవుటర్ రింగ్ రోడ్డు, హైటెక్ సిటీ తదితర ఎన్నో ప్రాజెక్టులకు విజన్ 2020లో భాగంగా చంద్రబాబు నాయుడు బీజం వేశారు. ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు, ఐటీ విప్లవం ద్వారా ప్రపంచమంతా ఉమ్మడి ఏపీవైపు చూసేలా అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047, పీ4 నినాదాలతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రానికి నడిబొడ్డున అందరికీ అందుబాటులో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారు. గత ఐదేళ్లు మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి అత్యంత విలువైన సమయాన్ని వృథా చేశారు. హైదరాబాద్‌ను పోగొట్టుకున్నా విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా తెచ్చుకున్నామన్నారు. రాష్ట్రానికి 900 కిలోమీటర్లకు పైగా కోస్తా ప్రాంతం ఉంది. మనం హైదరాబాద్‌ను పోగొట్టుకుంటే తెలంగాణ ప్రజలు కోస్తా ప్రాంతాన్ని కోల్పోయారు. తెలంగాణకు హైదరాబాద్ ఉంటే మనకు చంద్రబాబు నాయుడు ఉన్నారు. యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేయడమే గాక ఇరుగుపొరుగు, రాష్ట్రం, దేశం భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలన్నారు. పార్లమెంటులో యువత ప్రాతినిధ్యం వహించే పరిస్థితి రావాలి. 1991లో దూబగుంట రోశమ్మ నాయకత్వాన సారా వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు . మహిళలు చేపట్టిన ఆ ఉద్యమానికి అప్పట్లో సీపీఎం, సీపీఐ తదితర పార్టీలతో పాటు తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందన్నారు. అంగ, అర్థబలాలు కలిగిన సారా కాంట్రాక్టర్లను అడ్డుకుని దుకాణాల వేలం పాటలు జరగకుండా అడ్డుకున్నామన్నారు. అప్పట్లో మా పెద్దాయన ఎన్టీఆర్‌ను నెల్లూరుకు తీసుకొచ్చి వీఆర్సీ మైదానంలో బహిరంగ సభ నిర్వహించామన్నారు. సారా నిషేధమే లక్ష్యంగా ఎన్టీఆర్ ను ఆ సభకు ఆహ్వానిస్తే ఆయన ఏకంగా సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలులోకి తెస్తామని ప్రకటించారు. ఎన్టీఆర్ దెబ్బకు అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి దిగి వచ్చి సారా నిషేధం విధించారు. ఒక నిరుపేద మహిళ రోశమ్మ చేపట్టిన సారా వ్యతిరేక ఉద్యమం అప్పట్లో రాష్ట్రమంతా సంపూర్ణ మద్యపాన నిషేధానికి దారితీసిందన్నారు. నేను ఎన్నికల్లో నాలుగు సార్లు ఓడిపోయాను..కానీ ఏనాడు ప్రజా ఉద్యమాల విషయంలో వెనకడుగు వేయలేదు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంగా ఉన్నా పోరాటాలే ఊపిరిగా ముందుకు సాగాను. రాజకీయ నాయకులు ఓట్ల కోసమే కాదు...ప్రజలు, సమాజం కోసం పనిచేయాలి యువత రొటీన్ లైఫ్ తో సరిపెట్టుకోకుండా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాను. కార్యక్రమంలో పాల్గొన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ సునీత, వీ.ఎస్.యూ కళాశాల ప్రిన్సిపల్ విజయ, కోట సునీల్ కుమార్, అల్లం ఉదయ శంకర్, అల్లం ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మనిషి అభివృద్ధే నా లక్ష్యం

## బాపట్ల ఎమ్మెల్యే వేగేశన్న నరేంద్ర వర్మ రాజు



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 24)**

ప్రతి మనిషి అభివృద్ధే తన లక్ష్యమంటున్నారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజల అభీష్టమే నా మార్గం అని నమ్మే ప్రజానాయకుడుగా ప్రజలు అంటున్నారు. మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం కింద బాపట్ల 5వ వార్డు రైలు పేటలో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగు నీటి కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ,కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చిరకాలంగా శ్రమిస్తున్న వార్డు రహదారుల సమస్యను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖను ఆదేశించారు. అభివృద్ధికి వాహకంగా మారే రోడ్లపై పూర్తిస్థాయిలో ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు.

ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మహిళకు సహాయం ఒక బాధిత మహిళకు ఆర్థిక సహాయాన్ని అందించి, తన నాయకత్వానికి చెందిన మానవతా విలువలను ప్రదర్శించారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని, తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# మా ఇల్లు పోతుంది.. మాకు న్యాయం చేయాలి

**మార్కింగ్ కంటే ఎక్కువగా అధికారులు కోరుతున్నారు**
**బిల్డింగ్‌పైకి ఎక్కి వ్యక్తి ఆత్మహత్యాయత్నం**
**అధికారుల హామీతో సద్దుమణిగిన వివాదం**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**

రైల్వే అండర్ పాస్ అభివృద్ధి పనులలో భాగంగా సంతపేటలో ఉంగరాల శ్రీకాంత్, ఉంగరాల శివప్రసాద్ నివాసం మార్కింగ్ కంటే ఎక్కువ నగరపాలక సంస్థ అధికారులు కోరుతున్నారని బిల్డింగ్‌పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పటంతో రెండో పట్టణ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. వివరాల్లోకెళ్తే అగ్రహారం గేటు వద్ద రైల్వే అండర్ పాస్ పనులు ప్రారంభమయ్యాయి . ప్రారంభంలో అక్కడ డీకే పట్టాలు నివాస ఉంటున్న వారికి తొలగించి, వారికి వేరే మార్గంలో పట్టాలు ఇప్పిస్తామని ఆరోజు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హామీ ఇచ్చి అందులో హామీని అమలు చేశారని బాధితులు తెలిపారు. అండర్ పాస్‌కు రెండువైపులా రోడ్లు మార్జిన్ కొట్టవలసి ఉండగా నగరపాలక సంస్థ అధికారులు ఒక పక్కనే తొలగించడంతో తమ ఇల్లు పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు న్యాయం చేయాలని ఉద్దేశంతోనే మేము బిల్డింగ్ ఎక్కడం జరిగిందని ఉంగరాల శ్రీకాంత్ వెల్లడించారు. గతంలో అధికారులు ఇచ్చిన సర్వేకు ఇప్పుడు ఇచ్చిన సర్వేకు చాలా తేడా ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే మాకు న్యాయం చేయాలని వారు కోరారు. పనులు ఆపితే గాని మేము కిందకి దిగమని చెప్పడంతో సీఐ శ్రీనివాసరావు శ్రీకాంత్‌ని కిందకి దించి నగరపాలక సంస్థ అధికారులు బాధ్యులతో మాట్లాడి సమస్యను వివరించారు.







## చలివేంద్రాన్ని ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు








**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 24)**

బాపట్ల పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంధ్రేయ, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, సెక్రటరీ బత్తుల సురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు, ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన నగర మేయర్ గంగాడ సుజాత







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**

ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత 9వ డివిజన్ రాజీవ్ నగర్ 2వ లైన్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అర్బన్ హెల్త్ సెంటర్లో శుభ్రత, మెయింటెనెన్స్ సరిగ్గా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం పై అధికారులను తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, 35వ డివిజన్ కార్పొరేటర్ శాండిల్య, 3వ డివిజన్ తెల్లపల్లి గాంధీ పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)
జిల్లాలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ రీ డర్స్ సమస్య వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి డి ఓబులేసుకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు , జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడుతూ ఏళ్ల తరబడి విద్యుత్ సంస్థల్లో తక్కువ వేతనాలతో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వానికి తమ ద్వారా పరిష్కార మార్గానికి పంపాలని. కొత్తగా ఏర్పడుతున్న విద్యుత్ సబ్స్టేషన్లలో ఖాళీగా ఉన్న పోస్టుల విద్యుత్ డిపార్ట్మెంట్‌లోనే వివిధ సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను మీటర్ రీడర్స్ యొక్క విద్యా అర్హత ను బట్టి ఉపాధి కల్పించాలని అందుకు జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వీరి సమస్యల మీద ఎస్ఈ స్పందిస్తూ నూతన కాంట్రాక్టర్లు వచ్చారని, వెంటనే జిల్లాలోని ఏడు డివిజన్లో ఉన్న అధికారులతోటి నూతన కాంట్రాక్టర్ తోటి.యూనియన్ నాయకులతో అధికారులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి తమ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్ మీటర్ రీడర్స్ జిల్లా కార్యదర్శి కే సిద్దయ్య. ఒంగోలు డివిజన్ కార్యదర్శి బి. సిద్దయ్య , కనిగిరి డివిజన్ అధ్యక్షుడు పి.పిచ్చయ్య, దర్శి డివిజన్ నాయకుడు ఎస్కే మస్తాన్ వలి, నాగార్జునరెడ్డి, మధు కుమార్ దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# కాకానితో నేదురుమల్లి భేటి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు రాజకీయ అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

# ఫోర్జరీ సంతకాలు పుట్టించి స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారు

### దళిత ప్రజా సంఘాల నాయకుల ఆరోపణ

### సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ రమణరెడ్డి పై చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)
చెరువుకొమ్ము పాలెంలోని ఎస్సీ కులస్థుడైన తాటిపర్తి వెంకటస్వామి సర్వే నెంబరు 83/1లో 40 సెంట్లు భూమిని ప్రభుత్వం 1992లో డీకే పట్టా ఇచ్చారని, దానిని ఆనుకొని ఉన్న ఏకే బిఈడి కళాశాలను కొన్న సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఏ.వి రమణారెడ్డి ఆక్రమించుకోవడానికి కుట్ర చేస్తున్నారని దళిత ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. ఫోర్జరీ సంతకాలు పుట్టించి ఆ స్థలాన్ని కాజేయాలని చూస్తున్న సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ రమణరెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1996లో మరణించి ఉన్న వ్యక్తి వెంకటస్వామి తండ్రి తాటిపర్తి వెంకయ్య సమాధి తమ స్థలం దగ్గర ఉండకూడదని దాన్ని కూల్చి వేయాలని ఒత్తిడి చేస్తూ తప్పుడు కేసులు పెట్టి బెదిరిస్తున్నాడని బాధితులు అన్నారు. తాలూకా పోలీస్ స్టేషన్లో కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరణికోట లక్ష్మీనారాయణ, ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు చావలి సుధాకర్, పిన్నిక శ్రీను, దాసరి సుందరం, భీమవరపు సుబ్బారావు, గుంటూరు మస్తాన్ రావు, జై ఆంజనేయులు మాదిగ, పేరం సత్యం, ఎస్ కృపారావు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి



### తన ఇద్దరు చిన్నారులతో కలెక్టరేట్ వద్ద ఓ మహిళ హల్ చల్

### దాదాపు రెండు గంటలపాటు గేట్ ముందు బైఠాయింపు

### న్యాయం జరిగేలా చూస్తామని చెప్పి పంపిన ఒంగోలు టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)
తనకు న్యాయం చేయాలని కోరుతూ ఒక మహిళ తన ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద హల్ చల్ చేశారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి కలెక్టరేట్ మెయిన్ గేట్ ముందు బైటాయించింది. దాదాపు రెండు గంటలపాటు గేట్ ముందు నడిరోడ్డుపై కూర్చోవడంతో ఒంగోలు టూటౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు హుటాహుటిన అక్కడకు చేరుకొని ఆ మహిళ సమస్యను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. తనకు న్యాయం చేసేంతవరకు తాను ఇక్కడ నుండి వెళ్ళేది లేదంటూ ఆ మహిళ ఎర్రటి ఎండలో తన ఇద్దరు కుమార్తెలను రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధిత మహిళ మీడియాతో మాట్లాడింది. ఒంగోలు కమ్మపాలెంకు చెందిన హర్షవర్ధినికి జరుగుమల్లి మండలం కామేపల్లికి చెందిన చాంద్ బాషాతో వివాహమైంది. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే చాంద్ బాషా మరొక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని, హర్షవర్ధినిని ఇబ్బంది పెట్టడంతో తనకు న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించారు. కందుకూరు కోర్టు కొంత పరిహారం ఇప్పించింది. అయితే కొన్ని ప్రైవేట్ ఫైనాన్స్ లో చాంద్ బాషా తీసుకున్న రుణాలు తాను చెల్లించాలంటూ నోటీసులు పంపించడం, ఇబ్బందులకు గురిచేస్తుండటంతో హర్శివర్ధిని తన ఇద్దరు కుమార్తెలతో కలెక్టరేట్ గేటు ముందు బైటాయించింది. ఒంగోలు టూ టౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు ఆ మహిళతో మాట్లాడి నిరసన విరమింప చేసేందుకు ప్రయత్నించారు. మహిళా పోలీసులు ఆమెకు సర్దిచెప్పి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పి అక్కడ నుండి లేపి నిమ్మరసం నీళ్లు ఇప్పించి ఇంటికి పంపించారు.

# టిటిడి నూతన సంవత్సర పంచాంగాలు శ్రీగిరిలో విక్రయానికి సిద్ధం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)
తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన విశ్వావసు నామ నూతన సంవత్సర తెలుగు పంచాంగాలు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తులకు విక్రయానికి అందుబాటులో ఉంచినట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు వెల్లడించారు. టిటిడి పంచాంగాలు కావలసిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తలు కోరారు.



# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళికలో పేరు నమోదు చేసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 24)
రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయభాగం వారి ఆధ్వర్యంలో పెద్దారవీడు మండలం పెద్దారవీడు రైతు సేవాకేంద్రం కార్యాలయంలో వ్యవసాయ, వెలుగు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ ఎంఏవో బుజ్జి బాయి, సెర్ప్ ఏపీఎం కృపమ్మ సీసీ సుబ్బమ్మ, ఏఈవో సునీల్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రయినర్ దాదు లలితమ్మ వి రవీంద్రరెడ్డి (ఎల్-1) రైతులు, వీవోఏలు, వీఏఏలు ఎంఎంఎస్‌లు ఓబీలు, ఎల్‌సీఆర్‌బీలు హాజరయ్యారు. ఈ సమావేశానిలో 2025-26 సంవత్సరానికి పకృతి వ్యవసాయ భాగం వారు వార్షిక ప్రణాళిక తయారు చేస్తున్నారు. వార్షిక ప్రణాళిక ప్రతి గ్రామ సంఘం పరిధిలోని స్వయం, సహాయ సంఘాల ద్వారా ప్రతి రైతు కూడా వారు చేయబోవు మొత్తం విస్తీర్ణం పంట పేరు నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. నమోదు చేసుకున్న యడల రాబోవు సంవత్సరం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక , ఒక లక్ష్యంతో పకృతి వ్యవసాయం చేయడానికి వీలవుతుందని తెలియజేయడం జరిగింది.అంతేగాక ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం కచ్చితంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేయడం జరిగింది.ఇందుకోసం వ్యవసాయ, వెలుగు సిబ్బంది సహకారం ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఎంతో అవసరమని తెలిపారు. ఇందుకోసం అందరూ కూడా కలిసికట్టుగా గ్రామాల్లో పనిచేయాలని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమని ఏంఏవో తెలియజేశారు. ఏపీఎం కృపమ్మ మహిళా సంఘాల్లోని సభ్యులందరూ కూడా పకృతి వ్యవసాయం చేసేలా చూడాలని వీవోఏలకి తెలియజేశారు. ఎంఏవో బుజ్జిబాయి రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేసినట్లయితే పెట్టుబడి తగ్గడంతో పాటు మంచి దిగుబడును సాధించవచ్చని ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది తెలిపారు. రైతులువారి అనుభవం పంచుకున్నారు. సీసీ సుబ్బమ్మ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం గురించి మహిళా సంఘాల్లోని ప్రతి మహిళా రైతును కూడా చైతన్యవంతులు చేయాలని ఈ వార్షిక ప్రణాళిక నందు ప్రతి కుటుంబం కూడా భాగ్యస్వామ్యం అయ్యేలా చూడాలని తెలిపారు.

# మన వార్డు - మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 24)
బాపట్ల పట్టణం రైలుపేట 5వ వార్డులో మన వార్డు మన ఎమ్మెల్యే




కార్యక్రమంలో భాగంగా సోమవారం బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు. ఈ పర్యటనలో నిరుపేద అయిన కొత్తగర్ల నాగరత్తమ్మ మంచి నీటి సమస్యపై తీవ్ర ఇబ్బంది పడుతున్నానని ఎమ్మెల్యే వద్ద విన్నవించగా వెను వెంటనే మంచినీటి కుళాయి నిమిత్తం మున్సిపాలిటీ వారికి చెల్లించాల్సిన రుసుమును ఎమ్మెల్యే తన సొంత నిధులు చెల్లించి తక్షణమే వారికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగర్ల నాగరత్తమ్మ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ధన్యవాదాలు తెలిపారు.

# నిరాధారణ ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

### - నీలి పత్రిక పై పరువునష్టం దావా వేస్తాం - తప్పుడు రాతలు రాయిస్తే తాటతీస్తాం - జూలకంటి అక్కిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల, మార్చి 24)
తన పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ.., నీలి పత్రికలో విష ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి విష పత్రికలో తాను గ్రానైట్ లారీలను తరలిస్తున్నట్లు నిరాధార వార్తలు రాయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఖండించారు. మాచర్ల నియోజకవర్గానికి సంబంధం లేని ఎక్కడో తీసిన ఫోటోలను, మాచర్లలో జరుగుతున్నట్లు చూపిస్తూ తప్పుడు కథనాలు వండి వారిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆ విష పత్రిక పై పరువు నష్టం దావా వేసి, న్యాయపోరాటం చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వంలో పిన్నెల్లి బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రానైట్ లారీల దందాలో వందల కోట్లు కొల్లగొట్టిన ఉదంతాలను నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ మరువలేదని గుర్తు చేశారు. వారి చేసిన దందాలపై రేపోమాపో కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశిస్తున్న క్రమంలో ఆ అవినీతి మరకలను తమ పై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. మాచర్ల నియోజకవర్గంలో ఇటీవల వైసీపీ నాయకుల అక్రమాలు, అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో డైవర్షన్ రాజకీయాలకు పిన్నెల్లి సోదర్లు తెరతీశారని అక్కిరెడ్డి ఆరోపించారు. ఇప్పటికే చేసిన దందాలు, దౌర్జన్యాలకు అజ్ఞాతంలోకి వెళ్లిన పిన్నెల్లి సోదర్లను ఆ పార్టీ నాయకులతో పాటు ప్రజలు సైతం చీదరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టిని మరల్చడానికి తమ పై ఇటువంటి తప్పుడు వార్తలు రాయిస్తే తాట తీస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు తమ ఉనికి కోసం ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో కుట్రలు, అలజడులు సృష్టించాలని చూస్తున్నారని, ఇటువంటి నీచ రాజకీయాలు చేయలని చూస్తే తరిమికొడతామని ఈ సందర్భంగా అక్కిరెడ్డి హెచ్చరించారు.



# రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లోని పార్కులు అభివృద్ధి ప్రజలకు ఆహ్లాదమైన ఆనందాన్ని అందిస్తాం

## రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)

రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదమైన ఆనందాన్ని అందిస్తామని రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం వేకువ జామునే మంత్రి నారాయణ నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్, సూబేధార్ పేట, సంతపేట, రంగనాయకులపేట, ఇసుక డొంక, ఆనకట్ట రోడ్డు లోని మున్సిపల్ పాఠశాల, ఉర్దూ పాఠశాల లను సందర్శించి తిక్కన పార్కులో మీడియాతో మాట్లాడారు. ఆయా పాఠశాలల్లోని ఆటస్థలాలను పరిశీలించి, అనువైన చోట షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. అన్ని ప్రాధమిక పాఠశాలల్లో ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఉదయపు నడకదారులతో మాట మంతీ కలిపారు. రంగనాయకులపేటలోని తోపుడుబండ్ల వ్యాపారులు, టిఫిన్ అంగళ్ళ వారితో కలిసిపోయి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఉదయాన్నే ప్రజల చెంతకు చేరి వారితో మమేకమై వారికి కావాల్సిన అవసరాలు తెలుసుకుంటూ ముందుకు సాగిన మంత్రిని చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ సూచనలతో ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో ప్రతి తరగతికి ప్రత్యేక గది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రం లోని అన్ని మున్సిపల్ పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో పార్కుల అభివృద్ధి, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ప్రజల అవసరాలను నేరుగా వారి ద్వారానే తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలను అన్ని పార్కులను సందర్శించామని ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. నెల్లూరులోని అన్ని మున్సిపల్ పాఠశాలలను ఆధునికీకరించి రాష్ట్రంలోనే ది బెస్ట్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే జూన్ లో పాఠశాలలు రీఓపెన్ చేసే నాటికి అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. అలాగే ప్రతి పార్కులో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా వచ్చేనెలలో నగరంలోని అసంపూర్తిగా మిగిలిపోయిన భూగర్భ డ్రైనేజీ పనులు పునః ప్రారంభిస్తామన్నారు. దాదాపు 1200 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేస్తున్న భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ను కేవలం ఒక రూపాయికే ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో కనెక్షన్ చార్జీ ఐదువేలుగా ఉండేదని తమ ప్రభుత్వం కేవలం రూపాయికి అందిస్తున్నామన్నారు. నెల్లూరును దోమలు లేని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ఈ విధమైన అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ నరసింహారావు




(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 24)

కంభం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఎస్ఐ నరసింహారావు సిబ్బందితో కలిసి కంభంలో జరిగే పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఎవరైనా పరీక్షలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రశాంతత వాతావరణంలో విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు జరుపుకోవాలని, అలాగే విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ర్యాంకులు తెచ్చుకోవాలన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ఒక్క రూపాయి చెల్లిస్తే చాలు

## రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)

నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మరి కొద్ది రోజుల్లో పూర్తికానుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 165 కోట్ల హక్కుల నిధులతో మిగిలిపోయిన 10 శాతం పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. గతంలో 5 వేల రూపాయలు ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఫీజును ముఖ్యమంత్రితో మాట్లాడి కేవలం ఒక్క రూపాయి తీసుకునేలా ఒప్పించడం జరిగిందన్నారు. ఇది నెల్లూరు ప్రజలకు ఒకరకంగా శుభవార్తని నెల్లూరు నగరాన్ని దేశంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని మంత్రి చెప్పుకొచ్చారు. అలాగే రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదమైన ఆనందాన్ని అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం వేకువ జామునే మంత్రి నారాయణ నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్, సూబేధార్ పేట, సంతపేట, రంగనాయకులపేట, ఇసుక డొంక, ఆనకట్ట రోడ్డు లోని మున్సిపల్ పాఠశాల, ఉర్దూ పాఠశాల లను సందర్శించి తిక్కన పార్కులో మీడియా తో మాట్లాడారు. ఆయా పాఠశాలల్లోని ఆటస్థలాలను పరిశీలించి, అనువైన చోట షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. అన్ని ప్రాధమిక పాఠశాలల్లో ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఉదయపు నడకదారులతో మాట మంతీ కలిపారు. రంగనాయకులపేటలోని తోపుడుబండ్ల వ్యాపారులు, టిఫిన్ అంగళ్ళ వారితో కలిసిపోయి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఉదయాన్నే ప్రజల చెంతకు చేరి వారితో మమేకమై వారికి కావాల్సిన అవసరాలు తెలుసుకుంటూ ముందుకు సాగిన మంత్రిని చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ సూచనలతో ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో ప్రతి తరగతికి ప్రత్యేక గది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రం లోని అన్ని మున్సిపల్ పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో పార్కుల అభివృద్ధి, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ప్రజల అవసరాలను నేరుగా వారి ద్వారానే తెలుసుకునే ప్రయత్నం లో భాగంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలను అన్ని పార్కులను సందర్శించామని ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. నెల్లూరులోని అన్ని మున్సిపల్ పాఠశాలలను ఆధునికరించి రాష్ట్రం లోనే ది బెస్ట్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే జూన్ లో పాఠశాలలు రీఓపెన్ చేసే నాటికి అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. అలాగే ప్రతి పార్కు లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా వచ్చేనెలలో నగరంలోని అసంపూర్తిగా మిగిలిపోయిన భూగర్భ డ్రైనేజీ పనులు పునః ప్రారంభిస్తామన్నారు. దాదాపు 1200 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేస్తున్న భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ను కేవలం ఒక రూపాయికే ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో కనెక్షన్ చార్జీ ఐదువేలుగా ఉండేదని తమ ప్రభుత్వం కేవలం రూపాయికి అందిస్తున్నామన్నారు. నెల్లూరు ను దోమలు లేని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ఈ విధమైన అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, ఇతర అధికారులు, స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పరచుకోవాలి




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 24)

ఈ నెల 14వ తేదీన పొదిలి మండలం మాదాలవారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.7550గా నిర్ణయించారు. రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాలలో కందులు అమ్ముకోవాలని కోరారు. గ్రామాలలో వ్యవసాయ సహాయకులు, వెలుగు డీఆర్‌డీఏలో పనిచేయుచున్న గ్రామ ఆర్గనైజర్స్ ద్వారా రైతులలో విస్తృతంగా ప్రచారం చేశారు. అదేవిధంగా రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని వ్యవసాయశాఖ అధికారి జైనులాబ్దిన్ రైతులను కోరారు.

# మూడేళ్లలో పల్నాడులో ట్యాంకర్ల అవసరం లేకుండా చేస్తాం

## తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 16 గ్రామాలకు మంచినీటి సరఫరా ట్యాంకర్లు

## రేమిడిచర్లలో తాగునీటి సరఫరా ట్యాంకర్లు ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 24)

మూడేళ్లలో పల్నాడు జిల్లాలో నీటి ట్యాంకర్ల అవసరం లేకుండా ఇంటింటికీ సమృద్ధిగా రక్షిత మంచినీరు ఇస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. బొల్లాపల్లి, వరికెపూడిశెల, వాటర్‌గ్రిడ్, జల్‌జీవన్ మిషన్ చేయడ ద్వారా నీటి కరవుమాట రానివ్వమన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలంలో తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 16 గ్రామాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరా ట్యాంకర్లను సోమవారం సాయంత్రం రేమిడిచర్లలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. 16 ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజూ 140 ట్రిప్పుల చొప్పున 3 నెలల పాటు తాగునీటిని సరఫరా చేయనున్నారు. అందుకు గాను రూ.82 లక్షలు వ్యయం కానుంది. అనంతరం మాట్లాడుతూ నీటి ఎద్దడి ఉన్న 17 గ్రామాల్ని గుర్తించి ఆర్‌డబ్ల్యూఎ స్ అధికారులు, కలెక్టర్‌తో మాట్లాడిన 30 ట్యాంకర్లు మంజూరు చేయించామన్నారు. వాటిల్లో 16 ప్రారంభిస్తున్నామని, 2, 3 రోజుల్లో మిగిలినవీ అందుబాటు లోకి వస్తాయన్నారు. ఏ గ్రామంలో కూడా నీటి ఎద్దడి లేకుండా నీళ్లు అందిస్తామన్నారు. నిజానికి తెలుగుదేశం గత ప్రభుత్వంలో మొదలు పెట్టిన వాటర్‌గ్రిడ్ పూర్తయి ఉంటే ఈ దుస్థితే వచ్చేది కాదన్నారు. కానీ నాడు నిధులు ఇచ్చి, పనులు మొదలు పెట్టినా జగన్ అన్నీ ఆపేశారని వాపోయారు. నాడు వినుకొండ, గురజాల, మాచర్ల నియోజక వర్గాలకు 600కోట్లు పైగా నిధులిచ్చి, పనులు మొదలు పెట్టామని గుర్తు చేశారు. జల్‌జీవన్ మిషన్‌లో కేంద్ర నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వ పనులు ఆపేశారని మండిపడ్డారు. ఆ లోపాలు సరిచేసేలా ప్రస్తుతం జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా కేంద్రం రూ. 18వేల కోట్లు ఇస్తే.. చంద్రబాబు మ్యాచింగ్ గ్రాంట్ రూ. 2,800 కోట్లు కేటాయించారన్నారు. ఈ ఏడాదే పనులు ప్రారంభం అవుతాయని..మూడేళ్లలో ట్యాంకర్లకి టాటా చెప్పొచ్చన్నారు. పల్నాడు జిల్లాలో మొదటి విడతో రూ.200కోట్లతో 536 పనులు... రెండవ విడత రూ.298కోట్లతో 519 పనులు జరుగుతాయని తెలిపారు. సాగునీరు కోసం గోదావరి పెన్నా అనుసంధానానికి శ్రీకారం చుట్టారని.. పల్నాడు, రాయలసీమను సస్యశ్యా మలం చేయబోతున్నారన్నారు. 5 నదుల అనుసంధానంతో కరవులేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. నదుల అనుసంధానం, సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.30వేలకోట్లు బడ్జెట్‌లో కేటాయించామన్నారు. బొల్లాపల్లి జలాశయం పూర్తి అయితే పల్నాడు కరవు తీరి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. వరికెపూడిశెల కోసం కూడా చంద్రబాబు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. వినుకొండ పట్టణానికి కూడా రూ.161 కోట్లతో మంచినీటి ప్రాజెక్టు తీసుకుని వచ్చామని... ఇవన్నీ పూర్తి చేయడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం, జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# పట్టణంలో మౌలిక వసతులకు పెద్దపీట



**కందుకూరు పట్టణంలో రూ.1.37 కోట్ల నిధులతో వివిధ పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి**



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 24)**

కందుకూరు పట్టణం 30వ వార్డు నాంచారమ్మ కాలనిలో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు, డ్రైన్ కు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని శంకుస్థాపన చేశారు. కందుకూరు పట్టణంలోని ఓ వి రోడ్ లో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన చలివేంద్రం ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ సర్కిల్లో రూ.1.07 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న జంక్షన్ అభివృద్ధి, స్టోమ్ వాటర్ డ్రైన్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. తొలుత శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకి అధికారులు , స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎనిమిది నెలల్లో సుమారు 6 కోట్ల రూపాయలతో పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు



ఖర్చు చేసామని తెలియజేశారు.. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని దానిలో భాగంగా పామూరు రోడ్ జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ చేస్తున్నామని , భవిష్యత్తులో పట్టణంలోని అన్ని జంక్షన్స్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓవి రోడ్డులో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన అక్కడ ఏర్పాటు చేసిన మజ్జిగను స్థానికులకు ఎమ్మెల్యే ఇంటూరి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, గొంది నరసింగరావు, మొదడుగు వెంకటేశ్వర్లు, వడ్డెళ్ళ రవిచంద్ర, అప్పనపోయిన వెంకట నరసింహం, సవిడిబోయిన వెంకటకృష్ణ, మంచిరాజు వెంకట మురళీకృష్ణ, నల్లబోతుల మురళి, అత్తంటి శివకృష్ణ, గుర్రం మాల్యాద్రి, వడ్డేవల్లి వెంకటరావు, పీలా శ్రీనివాసరావు, రావూరి రామ కోటయ్య, గుర్రం మల్లికార్జున, అత్తంటి శ్రీహరి నాయుడు, అత్తోట మధుబాబు, నల్లూరి సూర్యనారాయణ, చుండూరి శ్రీనివాసరావు, మేడా మల్లికార్జున, కొత్తూరు వెంకట సుధాకర్, మురారిశెట్టి వెంకట సుధీర్, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదల హక్కు జకాత్ (విధి ధానం)

**కంభం చిన్న మసీదు ఆధ్వర్యంలో**

**200 మంది పేద ముస్లిం కుటుంబాలకు చేయూత**





**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 24)**

పవిత్ర రమజాన్ మాసంలో సమాజంలో పేదరికం వలన ఎవ్వరు పండుగ సంతోషాన్ని కోల్పోరాదన్న మొహమ్మద్ ప్రవక్త ప్రవచనాన్ని ఆదర్శంగా తీసుకొని గత 13ఏళ్లుగా కంభం చిన్న మసీదు వారి ఆధ్వర్యంలో నిరాటంకంగా సాగుతోంది నిరుపేదలకు ఉచిత జకాత్ కిట్ల పంపిణీ చేశారు. స్థానిక చిన్న మసీదు వారు దాదాపు 2,50,000 రూపాయల జకాత్ నిధులతో 200 మంది పేదవారికి రమజాన్ పండుగ నేపథ్యంలో 19 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను తయారు చేసి పంచడం జరిగింది. నేల మీద ఉన్న వారిపై దయ చూపితే, ఆకాశంలోని వారు తమపై కరుణ చూపుతాడు అన్న దివ్య ఖురాన్ సూక్తిని అనుసరించి ప్రతి యేటా తాము నిర్వహించే ఈ కార్యక్రమం తమకు ఎంతో ఆత్మ సంతృప్తిని కలుగజేస్తుందని మసీదు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మసీదు అధ్యక్షుడు డిష్ మున్నా, హాఫీజ్ హంజా, మౌలానా ఆదిల్, రిటైర్డ్ డి.ఇ జబ్బార్ సాబ్, మహబూబ్ బేగ్, అత్తార్ షేక్ హుస్సేన్(దాదా), ఖాసీం పీరా, సయ్యద్ ఖాన్, సమీర్, షాకీర్,రిహాన్, సాహిల్, షా హుస్సేన్ పాల్గొన్నారు.

## మిద్దె తోటల పెంపకంపై సోమవారం శిక్షణ





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 24)**

పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల మండలాల రైతు సేవ కేంద్ర సిబ్బంది, వ్యవసాయ అధికారులకు హోమ్ కంపోస్టింగ్,పోషక,కిచెన్ గార్డెన్,మిద్దె తోటల పెంపకంపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు కె.నీరజ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీసీడిఆర్సి ఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ వివిధ రకాల కంపోస్టు పిట్లు తయారీ, మిద్దె తోటలు, తోటలు పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. హైడ్రోఫోనిక్ కల్టివేషన్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఎడిఎ జే వెంకట్రావు, డిఆర్సి వ్యవసాయ అధికారులు వి.వెంకట శేషమ్మ,ఏ శైలజరాణి, ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి,నాలుగు మండలాల వ్యవసాయాధికారులు శేషారెడ్డి,నీరజ,జవహర్ లాల్ నాయక్,నిర్మలాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నాలుగు మండలాల రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రాహ్మణ భవనానికి రూ.2 లక్షలు సాయం అందించిన చీఫ్ విప్ జీవీ

**అపరకర్మల భవన నిర్మాణానికి కూడా సాయం చేస్తామని హామీ**

**కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుతోనే బ్రాహ్మణుల సంక్షేమం సాధ్యం**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 24)**

వినుకొండ నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న బ్రాహ్మణ భవనానికి ప్రకటించిన మేరకు రూ.2 లక్షలు విరాళాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులకు వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా కూడా అన్నివిధాల అండగా నిలుస్తామని కూడా హామీ ఇచ్చారు. వారి అపరకరమల సత్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా రూ.25 లక్షలు నిధులు తీసుకొచ్చి, పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే వేద పాఠశాల, గాయత్రీనగర్ అభివృద్ధికి అండదండలుగా ఉంటామన్నారు. సోమవారం వినుకొండలోని చీఫ్ విప్ కార్యాలయంలో తనను కలసిన బ్రాహ్మ ణ సంఘాలతో ఆప్యాయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు జీవీ. అనంతరం ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో బ్రాహ్మణ సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. ఈ దఫా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారి సంక్షేమం, అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామ న్నా రు. ఆ క్రమంలోనే బ్రాహ్మణ సంఘ అభివృద్ధి కోసం జరుగుతున్న భవన నిర్మాణానికి కావాల్సిన అనుమతులు కూడా వేగంగా వచ్చేలా ఆర్డీవో, తహసీల్దార్‌లతో మాట్లాడతానని తెలిపారు. అలానే గాయత్రీనగర్‌లో ఇల్లు కట్టాలి అనుకున్న వాళ్లు హౌసింగ్ లోన్‌లు, ప్రభుత్వం తరపున గృహ నిర్మాణ సాయం





అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గృహనిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడటం కూడా జరిగిందన్నారు. స్థలం, ఇల్లు లేని పేద బ్రాహ్మణులకు టిడ్కో ఇళ్లు ఇచ్చేలా చూస్తామని కూడా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తమ వినతులపై సానుకూలంగా స్పందించిన చీఫ్ విప్ జీవీకి ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మణ సంఘం తరఫున పీవీ సురేష్ బాబు, జీవీ రమణరావు, కేసనపల్లి సుబ్బారావు, గాలి శ్రీనివాసరావు, జి.మాధవరావు, బొగ్గరం బుచ్చిరాజు, సీహెచ్ భవాని శంకర్, బి.రవికుమార్, జనార్ధన చార్యులు, శ్రీనివాస్ శర్మ, వి.చంద్రశేఖర్, రఘు మాస్టర్, గాలి శ్రీ కృష్ణయ్య, మంత్రిరాజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 28న యూటీఫ్ ధర్నాకు నోటీసులు అందజేత





**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 24)**

ఉపాధ్యాయుని జీతభత్యాల చెలింపులో జాప్యాన్ని నిరసిస్తూ స్థానిక యూటిఎఫ్ నాయకత్వం సోమవారం ధర్నా నోటీసును ఎంఈఓ మాల్యాద్రికి అందజేశారు. శ్రీ సత్యనారాయణ,శ్రీనివాస ఎయిడెడ్ స్కూల్ ఉపాధ్యాయుడు ఓ.సూర్యనారాయణ జీతభత్యాల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యను పరిష్కరించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ, మండల విద్యాశాఖ అధికారులు కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ, ఉపాధ్యాయుని మానసిక సంక్షోభానికి గురి చేస్తున్నారంటూ యూటిఎఫ్ నాయకులు కంభం మండల శాఖ అధ్యక్షుడు షేక్ ఖాసిం పీర ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి మాల్యాద్రికి ధర్నా నోటీసు అందించారు. ఓ సూర్యనారాయణ అను ఉపాధ్యాయుడి పెండింగ్ శాలరీ బిల్లులు చేయమని, పలు దఫాలుగా యూటిఎఫ్ నాయకులు విషయం తెలియజేసినప్పటికీ, బిల్లులు చేయు ప్రక్రియ పై అలసత్వం వహిస్తున్న అధికారికి ధర్నా నోటీసును అందించారు. సమస్యను పరిష్కరించకపోతే ఈనెల 28వ తేదీన ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఐ.వి రామిరెడ్డి, ఏబీసీ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌ల పై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**

అక్రమ బెట్టింగ్ యాప్‌లపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒంగోలు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మేడా శ్రీనివాసరావు, అద్దంకి బస్ స్టాండ్ సెంటర్, నెల్లూరు బస్టాండ్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో యువతకి అక్రమ బెట్టింగ్ యాప్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యువత బెట్టింగ్ లుక్ పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు, ఎస్సై పున్నారావు, తదితర సిబ్బంది ఉన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

**అధికారులు ప్రజా దర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 24)**

అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. లింగసముద్రం మండలం ఎమ్మార్వో ఆఫీస్‌లో సోమవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లింగసముద్రం మండలంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని, భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. లింగసముద్రం మండలంలోని యర్రారెడ్డిపాలెం, పెంట్రాల, ఆర్ఆర్ పాలెం, మొగిలిచర్ల పంచాయతీల్లో జిజిపి ల్యాండ్‌లో ఉన్న ప్రజలు హౌసింగ్ స్కీమ్ ద్వారా కొత్తగా ఇల్లు నిర్మించుకునేందుకు పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదని అక్కడ ప్రజలు ఎమ్మెల్యేకి తెలియచేయగా, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా జాయింట్ కలెక్టర్ గారితో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. జాయింట్ కలెక్టర్ త్వరలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో మొత్తం 106 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చాయి. వాటిని సంబంధిత అధికారులు పంపించి సమస్యలను త్వరగా పరిష్కరించవలసిందిగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్.సీతామహాలక్ష్మి, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సర్వేపల్లి టీడీపీలో చేరికలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)**

ముత్తుకూరు మండలం దమ్మాయపాళెం పంచాయతీ పరిధిలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు 26 కుటుంబాలు. పడాల నరసారెడ్డి, సన్నారెడ్డి సుధాకర్, సన్నారెడ్డి కల్పనారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారికి ఆత్మీయ ఆహ్వానం పలికారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. టీడీపీలో చేరిన వారిలో దమ్మాయి శ్రీనివాసులు, వల్లం గంగాధర్, ఇంగిలేల వెంకటరత్నం, ఇల్లపు ధన్ రాజు, గుడిమెట్ల రాఘవయ్య, మూగా శ్రీకాంత్, పోలూరు రవి, పంది శ్రీనివాసులు, కమతం సతీష్, ఉప్పల సందీప్ గౌడ్, బాలాజీ గౌడ్, నివాన్ గౌడ్, సందు శాంతి గౌడ్, తదితరులు ఉన్నారు.

# అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తే భయపడతామా

**పోలీసుల అత్యుత్సాహం సరైనది కాదు**
**తగిన మూల్యం చెల్లించుకుంటారు**
**టిడిపి విష సంస్కృతిని తిప్పికొడతాం**
**వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి,**
**యర్రగొండపాలెం వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 24)**

త్రిపురాంతకం మాజీ ఎంపిపి ఆళ్ళ. ఆంజనేయరెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసులు నిర్భందించారని, ఇది అప్రజాస్వామికమని వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కొలేక ఓ కేసులో అన్యాయంగా ఎలాంటి పిర్యాదు లేకున్నా కుటుంబ సభ్యులకు కనీసం రెండు రోజులుగా సమాచారం ఇవ్వకుండా తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడంపై వారు కార్యకర్తలతో కలిసి వై. పాలెం స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు.



వివరాల్లోకి వెళ్ళితే త్రిపురాంతకం మండలంలో జరుగుతున్న యంపిపి ఉపఎన్నికల నేపధ్యంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా త్రిపురాంతకం-2 యంపిటిసి సభ్యురాలు సృజన హైద్రాబాదులో ఉండటంతో ఆమెను తీసుకువచ్చేందుకు వెళుతున్న ఆమె కుటుంభీకులను పెట్రోల్ బంకువద్ద అటాకాయించి ,కులంపేరుతొ దూషించి,గోడ్డలితో దాడి చేయబోయాడని సృజన బంధువు మాలపాటి సుందర్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేసాడు.దీంతో ఆళ్ళ ఆంజనేయరేడ్డిని అర్ధరాత్రి పోలీసులు అదుపులోకి తీసుకుని రోజంతా కస్టడిలో ఉంచుకుని విచారించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి యర్రగొండపాలెంలోని పోలీసు స్టేషన్ కు చేరుకుని డియస్ పి నాగరాజు, సిఐ సిహెచ్ ప్రభాకరరావులతో చర్చించారు,అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.18 మంది యంపిటిసిల బలం ఉన్న వైసిపి అభ్యర్ధిని తప్పించేందుకు టిడిపి నేతలు కుట్రబుద్దితొ ,వైసిపి యంపిటిసిలను భయభ్రాంతులను చేసేందుకు పోలీసు అస్రం ఉపయోగించారని అన్నారు.అధికారం ఉందనే గర్వంతొ అడ్డదారులలో పదవికోసం ప్రాకులాడటం సిగ్గుచేటని అన్నారు.యర్రగొండపాలెం యస్సై చౌదయ్య అధికారపార్టికి దాసోహం అయి చట్టాన్ని అతిక్రమించి అత్యుత్సాహం చూపాడని విమర్శించారు.ఆళ్ళ ఆంజనేయరెడ్డిపై అక్రమంగా మోపిన యస్సియస్టి అట్రాసిటి కేసు,హత్యాప్రయత్నం కేసు,అసంబద్దమని, ఆయన అరెస్టుపై న్యాయపరంగా పోరాడుతామన్నారు. వైయస్సార్ సిపి రాష్ట్ర అధికారప్రతినిధి,ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు 18 మంది యంపిటిసీలు వైసిపి వైపు ఉంటే అధికార మధంతొ యంపిపి పీఠం దక్కించుకునేందుకు టిడిపి ఇన్ చార్జి కుట్ర చేయడం సిగ్గుచేటని అన్నారు. ఆళ్ళ ఆంజేనేయరెడ్డి కులం పేరుతో దూషించారని, హత్యప్రయత్నం చేసాడని కావాలని తప్పుడు కేసులు నమోదుచేయడం దుర్మార్గమని అన్నారు. అసలు హత్యప్రయత్నం జరిగితే అతనికి చిన్నపాటి గాయంలేదని సాక్షులు లేరని, టిడిపి ఇన్‌ఛార్జి కుట్ర పన్నాగానికి పోలీసులు వత్తాసు పలికారని విమర్శించారు. నియోజకవర్గ ఇన్చార్జి దిగజారుదు రాజకీయాలకు పాల్పడుతు నీచరాజకీయాలు చేస్తున్నాడని,కుటుంభాలను నడిరోడ్డుమీదకు ఈడ్చి గందరగోళం సృష్టిస్తున్నాడని అన్నారు. చిన్నచిన్న విషయాలలో పోలీసుస్టేషన్ కు పిలిపించి కర్కషంగా కాళ్ళతొ తన్నడం,వృధ్ధాప్యంలో ఉన్నవారిపై చేయిచేసుకోవడం పోలీసులకు తగదని హితవు పలికారు. అడ్డగోలుగా వైసిపి నాయకులపై కేసులు పెట్టడంలో పోలీసులకు సరికాదని,నిజనిజాలు తెలుసుకోవాలని,అధికార పార్టి నాయకుల మాటలకు తలలూపితే ,తగిన మూల్యం తప్పదని అన్నారు, వైసిపి ఎంపీపీ అభ్యర్ది పై పెట్టిన అక్రమ కేసులపై న్యాయ బద్దంగా పోరాడుతామని,టిడిపి కుట్రలు సాగవని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు భారిగా పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడే వారి పై విస్తృత తనిఖీలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వులు మేరకు టౌన్ డీఎస్పీ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలో సింగిల్ నెంబర్ లాటరీ ఆడే వారి గురించి, ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడే వాళ్ల గురించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా సింగిల్ నెంబర్ లాటరీ ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5500 అమౌంట్‌ను సీజ్ చేశారు. ఎవరైనా పట్టణంలో సింగిల్ నెంబర్ లాటరీ గాని, ఆన్లైన్ బెట్టింగులు గాని ఆడుతూ ఉన్నట్లయితే అటువంటి వారిపైన కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని ఒన్ టౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పి.ఎస్ సిబ్బంది ఉన్నారు. అక్రమ బెట్టింగ్ పాల్పడుతున్న యువత సెల్ ఫోన్స్‌కు బానిసలై బెట్టింగ్లకు పాల్పడి మోసపోవద్దని అవగాహన కల్పించారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 24)**

కొండపి మండలంలోని ఖరీఫ్ యాక్షన్ ప్లాన్- 2025 కార్యక్రమంలో భాగంగా రైతు సాధికారిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం శాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందితో కన్వర్జేషన్ మీటింగ్ కొండపి డిఆర్‌డీఏ వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం, పెరటి తోటలు, ఎనీ టైం మనీ, ఏ గ్రేడ్ మోడల్ కషాయాల గురించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన పంటలతో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో అధిక మోతాదులో వాడే రసాయన ఎరువులు వల్ల నేల ఏ విధంగా నిస్సారవంతమవుతుందో వెలుగు వివోఏలు, ఓబీలు, సీసీలు, వివిఎ, రైతులకు అవగాహన కలిగించారు. పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో కూరగాయలను పండిస్తున్న కట్టవారిపాలెం నివాసి ఆరికట్ల రాఘవులు, పెరిదేపి గ్రామ నివాసి అంగలకుర్తి ముసలయ్యని అధికారులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, ఏ ఈ ఓ కుమార్ ,వెలుగు ఎపిఎం గోపీనాథ్, ఏపీ సీఎన్ ఏఫ్ ప్రాజెక్ట్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఝాన్సీ, మాస్టర్ ట్రైనర్ ఎస్తేరు యూనిట్ ఇన్చార్జీలు మందాకిని, మాధవ, రంజిత్, ఐసిఆర్‌పిలు మాలకొండయ్య, జోత్స్న, నాగరాజు, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టర్ కార్తీక్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 24)**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వస్తున్న అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీతో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్‌డివో పిడి నాగరాజకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కారించాలన్నారు. అట్రాసిటీ బాధితులకు రాయితీలు త్వరగా ఇవ్వాలి : రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అట్రాసిటీకి గురైన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా మంజూరు చేయాలని ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అట్రాసిటీకి గురైన ఎస్టీలు, షెడ్యూల్డ్ తెగల వారికి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, సంక్షేమ పథకాలు ఎలా తీసుకోవాలో కూడా తెలియని దయనీయ స్థితిలో వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని బాధితులకు అండగా నిలవాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని విన్నవించారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 309 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 138, మున్సిపల్‌శాఖకు సంబంధించి 33, సర్వేకు 30, పంచాయతీరాజ్‌శాఖకు 21, స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 9 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.





## విద్యార్థి అదృశ్యం







**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 24)**

మండలంలోని ముప్పలపాడు గ్రామనివాసి బిపిఎం వెండి దండి శివశంకర్ రెడ్డి కుమారుడు గుంటూరు నారాయణ విద్యాసంస్థ పట్టాభిరాంపురం ఏరియాలో పదో తరగతి చదువుతూ ఫిబ్రవరి 13వ తేదీ స్కూల్ నుండి అదృశ్యమయ్యాడు. నేటికీ ఆచూకీ తెలియలేదు. నారాయణ విద్యాసంస్థలో పట్టాభిపురం వారు 90 శాతం రాయితీ సీటు దక్కటంతో చేర్పించారు. కానీ నారాయణ సంస్థ వారు ఎక్కువ ఫీజు కోసం ఒత్తిడి చేశారు. విద్యార్థి గురించి విద్యాసంస్థ వారు తమ బాధ్యత ఏమి లేదన్నట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని విద్యార్థి తండ్రి వాపోయారు. పట్టాభిరాంపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినప్పటికీ ఎలాంటి రిజల్ట్స్ లేకపోవడంతో గుంటూరు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుకి, గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ కి సోమవారం కలిసి ఫిర్యాదు చేశారు.

## ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో కందుకూరు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి**
**ఇఫ్తార్ విందు సర్వ మత సామరస్యాన్ని పరిమళింపజేస్తాయి**
**రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైంది**
**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 24)**

ఇఫ్తార్ విందు సర్వ మత సామరస్యాన్ని పరిమళింపజేస్తాయని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం కందుకూరు పట్టణంలోని శివాలయం వద్దగల పెద్ద మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మనిషి సత్ప్రవర్తనతో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. అనంతరం స్వయంగా ముస్లిం సోదరులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, షేక్ మున్నా, షేక్ మహబూబ్ బాషా, షేక్ మా భాష, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్ బాషా, షేక్ నజీర్, షేక్ గౌస్ బాష, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ ఖలీల్, షేక్ ఫాజిల్ , ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కూలింగ్ వాటర్ చలివేంద్రం ప్రారంభించిన ఎస్ఐ



**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 24)**

పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం ఉదయం మై జీవన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తండ్రి జనాబ్ షేక్ మహబూబ్ బాషా, జేజి నాయన స్వర్గీయ ల్యాండ్ లార్డ్ జనాబ్ షేక్ లతీఫ్ సాహెబ్ జ్ఞాపకార్థం షేక్ బాజీద్ బాషా, డాక్టర్ షేక్ లతీఫ్ సాహెబ్ ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ చలివేంద్రం శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన కంభం మండలం ఎస్ఐ బి నరసింహారావు తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కూలింగ్ వాటర్ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ ప్రయాణికులకు ఆరెంజ్ జ్యూస్ పానీయాన్ని తమ చేతుల ద్వారా పంపిణీ చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణీకుల దాహార్తి తీర్చేందుకు కూలింగ్ చలి వేంద్రం ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమమని, తమ తండ్రి పేర ఇటువంటి మంచి కార్యక్రమాలు మై జీవన్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న అన్నదమ్ములు బాజీద్ బాషా, డాక్టర్ లతీఫ్ సాహెబ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గొంగటి చెన్నారెడ్డి, డాక్టర్ షేక్ మహబూబ్ బాషా, అడ్వకేట్ ఎం మహబూబ్ బేగ్, ఎంపీటీసీ 2 ఎస్ ఎండి రఫీ, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సలీమ్, షేక్ డిష్ మున్న పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com